శ్రీ రాజగోపాలాచారిగారి జీవితచరిత్ర.



రచయిత:-

ఆర్. నారాయణమూర్తిగారు, బి. ఏ.

No.

The Nellore Progressive Union.

నెల్లూరు ప్రోగ్రెసివ్ సమాజము, నెల్లూరు.

శ్రీ తిక్కన గ్రంథాలయము.

వేంకటరాయశాస్త్రి సంస్కృత గ్రంథాలయము

THE CORONATION LIBRARY

శ్రీ ______________________________

______________________________ గారిచే బహూకృతము.

L. P. Hall Nellore.

1944.

కాపీరైటు] [వెల 0—8—0

వేణుఆర్టుప్రెస్‌నందు ముద్రితము
ఆర్కెట్‌తోట, రాజమండ్రి.
1944

శుభమస్తు.
అవిఘ్నమస్తు.
శ్రీపరబ్రహ్మణేనమః.

శ్రీ రాజగోపాలాచారిగారి జీవితచరిత్ర.

శ్రీరాజగోపాలాచారిగార్ని రాజాజీ అనునామముతో గూడ పిలుచుచుందురు. 'రాజాజీ' అను పేరుయే యెక్కువ వాడుకలో నున్నది. ఇతడు దక్షిణహిందూదేశములో సేలము జిల్లాయందలి 'కూసూరు' అను గ్రామములో జన్మించెను. ఇతని తలిదండ్రులవిషయమై విశదముగా మాకు తెలియనందున వ్రాయలేదు. ముందుప్రచురణలో వ్రాయుటకు ప్రయత్నము చేయుదము. కాని యితడు మంచిశ్రోత్రియమైన కుటుంబములో జన్మించినట్లు తెలియుచున్నది. కూసూరుగ్రామములో నిక్కలి గౌరవమైన కుటుంభము లున్నట్లును అందొక గౌరవనీయమైన కుటుంబమున కతడు చెందినట్లును తెలియుచున్నది. బాల్యము నుండియు గొప్పమేధాశక్తిగలవాడు. ఎలిమెంటరీపాఠశాలలో కొద్దిరోజులే చదివియున్నను, యింటివద్ద విద్యాభ్యాసము చేయుచుండెను. పండితగృహములో బుట్టి యుండుటచేతను, విద్యయందభిలాషకలిగియుండుటచేతను, మఱియు నైసర్గికమైన బుద్ధిబలమును కలిగియుండుటచేతను, స్వయముగా విద్యనభ్యసించెను. ఏవిషయమైనను ఒకసారి చదివిన జ్ఞాపకముండునట్టి

గల శక్తియు [illegible]. చిన్నదేహముగా [illegible] నేకసం ల్పగాహిగా నుండెడువాడు. ఔదార్యము అతని వివేకమునకు [illegible] శ్రద్ధతో పాఠములను చెప్పెడివారు. బహు శ్రద్ధాభక్తులతో వారిని గౌరవించి దిగువతరగతులలో మిగిలిన బాలురకన్న పరీక్షలలో గొప్పగా నుత్తీర్ణుడై మంచిపేరు గాంచు చుండెను. ప్రాథమికవిద్య పూర్తిఅయినతరువాత రాజాజీ సేలంలో హైస్కూలునందు ప్రవేశించి అతిత్వరలో విద్యపూర్తి చేసెను. ఎంట్రెన్సుపరీక్షలో నుత్తీర్ణుడైన తరువాత బెంగుళూరు నందున్న సెంటుజోసఫ్ కాలేజీలో బ్రవేశించెను. కాలేజీవిద్య నభ్యసించుచుండగా నితనికి విశాలమైన ప్రపంచపరిజ్ఞానము కలుగుట మొదలిడెను. విద్యయందు మిక్కిలి శ్రద్ధవహించెను. దేశ రాజకీయపరిస్థితులను గమనించుట ప్రారంభించెను. అప్పటిదేశ నాయకులయొక్క జీవితచరిత్రములను వారియొక్క యుద్యమము లను పూర్తిగా గమనించి బహిరంగసభలకుబోయి రాజకీయ విషయములను శ్రద్ధతో గ్రాహ్యము చేసికొనుచుండెను. కాలేజీలో విద్యార్థిసంఘమునకు నాయకత్వము వహించి చాలకాల మునిర్వహించెను. ఉపన్యాసములలో పోటీచేసి తీవ్రమైన యుపన్యాసములిచ్చి బహుమానముచేసెను. సభాపిరికితనములేక చాల నెప్పుడు మాట్లాడుటలో [illegible] నితడలవాటుచేసెను. యథార్థమైన విషయములనుగూర్చి వాదించుట కితడెంతమాత్రమును అధైర్యపడువాడు కాడు. ఎదుటివారిని తనవాక్ప్రభావము వలన యేవిషయములోనైనను తృప్తిపఱచగల శక్తిసామర్థ్యములు గలవాడు. విశేషమయిన మేధాప్రభావము కలిగినవాడు.

[illegible]రులో [illegible] కాలేజీలో [illegible]యం ను శ్రీ [illegible], [illegible]ద్యాశాఖలో పనిచేయుటకు అభిప్రాయము కలిగెను. కాని [illegible]. [illegible]లు [illegible] వెళ్ళుమని [illegible] లేకపోయి నను [illegible] 'లాకాలేజీలో' ప్రవేశించెను. [illegible] ప్రపంచపు [illegible] కవకాశముం డెను. మొదటినుండియు [illegible]కుతూహలము కలిగియున్న రాజా జీకి ముఖ్యమయిన సావకాశములు దొరికెను. అప్పటిదేశకాల పరిస్థితులను గమనించుచు వివిధదేశములయొక్క చరిత్రములను పూర్తిగా గమనించుట కవకాశ మేర్పడెను. [illegible]శ్రమతో [illegible] పూర్తిచేసి ప్లీడరు[illegible] నమోకొని వెంటనే సేలం కోర్టులో ప్రాక్టీసును ప్రారంభించెను. పెద్దవారిదగ్గర రెక్కా వకాల ము [illegible]కుండగానే తన స్వతంత్రశక్తివలన అతిత్వరలో పేరును సంపాదించెను. దినదినాభివృద్ధియై వ్యవధిలేకుండ కోర్టు వ్యాపారములను చూచుచుండెను. ప్రజలుకూడ తనయందభి మానముతో పనిచేయుచుండెను. సివిలుసంబంధమయిన కేసు లధికముగా వచ్చుచుండెను. ధనరాబడికూడ హెచ్చెను. ప్రజా క్షేమమునకై రాజకీయములో మధ్యమధ్య పాల్గొనుచుండెను. ఇతరప్రదేశములందు కేసులనొప్పుకొని ఆప్రదేశములందున్న కోర్టులకుబోయి పనిచేయుచుండెను. తఱచు తన కేసులన్నిటిలోను జయముగాంచుటచే మంచిపేరుప్రతిష్ఠలు వచ్చుచుండెను. సేలం

జిల్లాలోనున్న న్యాయవాదులలో [illegible] చాల
పెద్దకేసులలో బనిచేసి జయముగాంచెను. ఏకేసునందైన
యితనిమేధాశక్తి నుపయోగించుటయేగాక న్యాయాధికారియె
దుట తనయభిప్రాయమును చక్కగ బోధపఱచుటకు భాషాపరి
జ్ఞానముండుటచే బలహీనమయిన కేసులుకూడ జయప్రద
మయ్యెను. ప్రతికేసును మొదట సూక్ష్మముగా విమర్శించి కేసులో
బలమయిన అంశములనుగ్రహించి విచారణ కాలమందు వాటిని
న్యాయాధికారిమనస్సున నాటుకొనునట్లు బల్లగుద్ది చెప్పువాడు.
ఇప్పటికిని యట్టిమేధాశక్తి వలన రాజకీయములో నితడు నగ్రస్థాన
మునుండి పనిచేయుచుండెను. [illegible] ప్రజ
లను సమానభావముతో జూచుచు, ధనహీనులైనవారి కెల్లం
పక వీరియొక్క క్షేమముకొఱకు హృదయపూర్వకముగ ప్రయ
త్నములుచేయును. పెద్దపెద్ద జమీందారుల కేసులలో చాలగొప్ప
జయమును గాంచెను. ఇట్లు కొన్నిసంవత్సరములు పనిచేసిన
తరువాత రాజకీయమం దభిలాషకలిగి బహిరంగసభలకు బోవు
చు తీవ్రమయిన యుపన్యాసము లిచ్చుచుండెను. ప్రథమమున
నితని యుపన్యాసములు దేశనాయకులను ప్రజలనుకూడ నాక
ర్షించుచుండెను, పత్రికలకు తీవ్రమయిన వ్యాసములను వ్రాయుట
ప్రారంభించెను. ఇతనివ్యాసములను చదివిన రాజకీయవిషయము
లలో నితనికెట్టి యపారమయిన జ్ఞానముండెడిదో మనకు బోధ
పడును. 1920–21 సంవత్సరములలో గాంధీమహాత్ముడు దక్షి
ణాఫ్రికానుండివచ్చి తనయుద్యమమును దేశమంతటను ప్రచార

ను చేయుచుండగా రాజాజీ గొప్ప న్యాయకోవిదుడై బనిచేయుచుం డెను. చాలకాలమునుండి మహాత్ముని ఎరిగియుండినందున చెలికా డగుటచే రాజాజీ గాంధీతత్త్వమందలి యథార్థమును గ్రహిం చినవాడై వెంటనే యుద్యమమందు బ్రవేశించకపోయినను బయటనుండియే యుద్యమమునకు సహకారిగా బనిచేయుచుం డెను. తరువాత క్రమముగా కాంగ్రెసుసభలకుబోయి గాంధీతో మైత్రి యలవడినతరువాత పూర్తియైన గాంధీతత్త్వబోధకు డయ్యెను. వీరిద్దరు సమకాలికు లగుటచే అధికమయిన స్నేహ భావముతో బ్రవర్తించుట తటస్థమయ్యెను. స్నేహమేగాక బం ధుత్వముకూడ నేర్పడి వీరియొక్క మైత్రి దేశోద్ధారణకు బ్రోద్బ లము కలుగజేసెను. మహాత్మునియొక్క కుమారునకు రాజాజీ తనకుమార్తెనిచ్చి వివాహము గావించెను. గాంధీజీ వైశ్యకుల స్థుడు. రాజాజీ వైష్ణవమతస్థుడు. తనకుమార్తెను అతనికుమారున కిచ్చి వివాహము గావించెను. వధూవరులుకూడ విద్యావంతులే; ఈవిధముగా గాంధీరాజాజీలిద్దరును వియ్యంకులైరి. ఇది చాల గొప్పవిషయము వీరికిజాతిమతభేదములతో సంబంధములేక ప్రపంచ మునంతటినియొకదృష్టిలో జూచు గొప్పమేధావంతులు. ఈవివాహ సంతరమునుండి రాజాజీ గాంధీజీనివిడువక అనేకవిషయము లలోను సహాయముగానుండిమహాత్ముడు జైలుకు వెళ్ళినప్పుడు 'యంగ్ యిండియా' అను పత్రికను తానే స్వయముగా నడు పుచూ, గాంధీఅభిప్రాయములను దేశమునకు దెలియజేసెను. ముఖ్యమయిన కొన్ని రాజకీయవిషయములలో మహాత్మునకు

[illegible]లో [illegible] [illegible] గాములను [illegible] చేయుచున్నను.

శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖానుగారు 'ఫ్రాంటియర్ గాంధీ' యని ప్రసిద్ధి [illegible] వలె శ్రీ రాజగోపాలాచారిగారు 'దక్షిణ గాంధీ' యని [illegible]. హిందూ దేశమునకు దక్షిణభాగమున [illegible]. అనగా ముఖ్యముగా [illegible] [illegible] గొప్ప కీర్తిని గడించిరి. ఆదేశమునకు గొప్ప సేవ చేసియున్నారు. ఆదేశముపైనను ప్రజల పైనను మిక్కిలి అభిమానముగలిగి తనత్యాగము చూపెను. ఇటీవల మంత్రిపదవిలోనుండగా సీయురకు 'రాజాజీ' యని బిరుదమిచ్చి దీనినే నారసనామమొనర్చిరి. ప్రస్తుతము కొన్ని గ్రామముల [illegible] ప్రజలకు 'రాజాజీ' యన్న దేశనాయకులలో నెవరైనదియు దెలియుట లేదు. దీనికి ముఖ్యకారణము వారికి రాచకీయములందు శ్రద్ధలేకయు, రాజాజీ జీవితచరిత్రము దెలిసికొనకపోవుటయున్న దేశనాయకులలో మహాత్మునకు ప్రతిపక్షయముగాను అభిప్రాయములు, సలహాలనుగైకొనుటకు ముఖ్యముగా ముగ్గురు నాయకులు గలరు. అందు 'రాజాజీ' యొకడు. మిగిలినయిద్దరు సర్దారు వల్లభాయిపటేలుగారును, రాజేంద్రప్రసాదుగారున్ను, దీనినిబట్టి మహాత్ముడితరులతో ముచ్చటింపడని యర్థముకాదు. జవహరులాలు మొదలగు మహానాయకులు గలరు. వీరు ముప్వురును వయస్సున పెద్దవారు. లోకానుభవముగలవారు. బహునిర్మలమయిన మనోప్రభావముచే [illegible]

పులను త్యాగము చేయుచున్నవారు. వీరి ముగ్గురను "Gandhian Triumvirate" అందురు. కొన్నిసంవత్సరములు 'రాజాజీ'యే స్వతంత్రముగా గాంధీమహాత్ముని అభిప్రాయములను, ఆయన అనుమతిపైనిగాని, ప్రజలకు వెల్లడిచేయుచుండెడివాడు. వీటిని గాంధీ స్వాభిప్రాయములనియే ప్రజలు పాటించుచుండిరి. ఎవరైనను విద్యావంతులై, మేధాశక్తి నుపయోగించు విమర్శకులు అడ్డువచ్చి ప్రశ్నించుచు, అట్టివారికి 'రాజాజీ' తగు సమాధానములిచ్చి తృప్తిపఱచలేనప్పుడును, మహాత్ముడు కలుగజేసికొనుచుండెను. మహాత్ముని మాటలయేగాక ఆయన వ్రాతమూలముగను మాటలను ననుసరించి ఏకనోర్లు బంధింపబడెడివి. ఇది ఆయనలోనున్న మహత్తరమయినశక్తియని మనమంగీకరింపక తప్పదు. 'రాజాజీ' గొప్పమేధావంతుడును, ప్రజ్ఞావంతుడును, వేలకొలది ప్రజలకు సమాధానములు చెప్పుచు వారిని తృప్తి పఱచినవ్యక్తి. సామాన్యుడుకాడు అనేక మహాసభలలో దన వాక్చాతుర్యమువలన మెప్పుపొందినవాడు.

మహాత్ముడు 1921 సంవత్సరములో నీయుద్యమమును స్థాపించి ప్రచారముచేయ ప్రారంభించెను. అప్పటికి 'రాజాజీ' యుద్యమములోనికి బూర్తిగా దిగియుండలేదు. కాని అప్పటికి కూడ నీయన మహాత్ముని అనుచరుడే! మహాత్ముడు రాజకీయ ఖైదీగా వెళ్ళినపుడు ఆయనపత్రిక 'యంగ్ యిండియా' సంపాదకీయమును రాజాజీ వహించెను. పత్రికను మంచిపద్ధతులలో నడపెను. నిగినశ్రద్ధవహించి ఘాటైన వ్యాసములను వ్రాసెను.

మరల 1932 సంవత్సరమున సెప్టెంబరునెలలో బ్రిటిషుప్రధాన మంత్రియగు 'రామ్సేమెక్డొనాల్డు' ఆదిఆంధ్రుల విషయమున చేసిన కమ్యూనల్ యెవార్డు సందర్భములో నాయకుడు ఆహార విసర్జనచేసి ఉపవాసదీక్షను వహించగా రాజాజీ మధ్యవర్తిగా బనిచేసి తనచాకచక్యమువలన సంధిగావించెను. గాంధీయొక్క పట్టు రాజాజీ తెలిసినవాడు గాన అహోరాత్రములు శరీరమునకు శ్రమయనక పనిచేసియుండెను. తుదకు తన ప్రయత్నములు సాఫల్యమయ్యెను. మహాత్ముడు యరవాడజైలులో నున్నంత కాలము మహాత్ముడులేనిలోటు రాజాజీ పూర్తిచేసెను. కడు సమర్థతతో గాంధీచేయుకార్యము లన్నిటిని నెరవేర్చెను. ఎవరికితగి నట్లువారికి సమాధానము లిచ్చుచు గాంధీ [illegible] రాజాజీ చూచుచుండెను. ఇతడే అపరగాంధియని గ్రహింపగల శక్తిసామర్థ్యములను జూపెను. 1922 సం॥లో గయాలో కాంగ్రెసు మహావైభవముతో జరిగెను. మహాత్ముడు లేకపోయినను దేశమందలి పెద్దనాయకులందరును వచ్చియుండిరి. [illegible] దేశబంధు చిత్తరంజనదాసును పండిత మోతీలాల్ నెహ్రూ [illegible] మెజార్టీయున్న పార్టీతో గలిసి పురపాలకసంఘములలోనికి ఎసంబ్లీలలోనికి కాంగ్రెసునాయకులకు ప్రవేశముండవలయునని పట్టు పట్టిరి. ఈపరిస్థితులలో గాంధీపార్టీని రాజాజీ నడిపించెను. గాంధీ తత్వముప్రకారము కౌన్సిలుప్రవేశమున కెట్టిసావకాశములు లేవనియు నింకను కొంతకాలము కాంగ్రెసాభిప్రాయము సాగుచుండవలయుననియు రాజాజీ, సర్దారుపటేలు మొదలగువారితో జే

ధృఢముగా నెదుర్కొనెను. దేశనాయకుని అభిప్రాయమునకు వ్యతిరేకమయిన తీర్మానములని వాటిని గట్టిగా ఖండించి [illegible] దలతో గాంధీ నియమమును స్థాపించెను. గాంధీ అభిప్రాయము లకు వ్యతిరేకముగా నడచినచో దేశక్షేమము, ప్రజాక్షేమము చెడునని రాజాజీ వెల్లడిచేసెను. గయాకాంగ్రెసు తీర్మానము లన్నియు నీనాయకులయొక్క అభిప్రాయభేదములతో నాగి పోవలసివచ్చెను. ఇట్టి వియచ్ఛన్నములవలన నాయకులు అభి ప్రాయభేదముతో వెడలిపోయిరి. కాని కాంగ్రెసుమాత్రము జయప్రదముగా జరిగెను.

1922 సంవత్సరములో కాంగ్రెసుఉద్యమము చాల తీవ్రముగా నుండెను. దేశములో ప్రజలయొక్క నాగరికత హెచ్చెను. ప్రభుత్వవిధానములను పామరులుకూడ వెల్లడిచెయ్యసాగిరి. విశేషమయిన జ్ఞానముకలుగుచుండెను. మహాత్ముడు సివి ల్ డిసోబిడియెన్సును ప్రారంభించనుండెను. నాయకులందరు ఉల్లాసముతో నీయుద్యమమును సాగించుటకు సిద్ధముగానుండిరి. ప్రజాప్రాబల్య మధికమయ్యెను. ఎక్కడజూచినను మహాకోలాహల ములు సాగుచుండెను. ప్రజలు తిరుగుబాటుల కుద్యమించియుం డిరి. ఇట్టిస్థితిలో 1922 సంవత్సరము జాన్యువరి 14 తేదీని అన్ని పార్టీలనాయకులను సమావేశము కావలయునని, పేరికి సంబం ధములేక మధ్యస్థులుగా నున్నవారు నియమించిరి. ప్రభుత్వము నకును కాంగ్రెసునకునుమధ్య వ్యవహరించి [illegible] చేయుటయే వీరియుద్దేశము. [illegible]

ముగ్గురు నీకాన్ఫరెన్సుకు సెక్రటరీలుగా బనిచేసిరి. ఈసమావేశమునకు రమారమి 800 ప్రజలు వచ్చియుండిరి. వీరందరును అన్నిపార్టీలవారికిని సంబంధించియుండిరి. మహాత్మాగాంధీకూడ నీసమావేశమునకు వచ్చియుండెను. కాన్ఫరెన్సులో పాల్గొనక పోయినను, అక్కడ చర్చించువిషయములను గమనించుటకు గాంధీవచ్చియుండెను. ఈకాన్ఫరెన్సులో మధ్యవర్తులు నియమించిన తీర్మానములను ప్రభుత్వము సాగించనిపక్షములో ప్రభుత్వ నిరాకరణయుద్యమములలో బెట్టుటకు సిద్ధముగా నుండెను. 1922 సంవత్సరములో నిండియాప్రభుత్వ ప్రతినిధి లార్డురీడింగు ఇతడు జిన్నా, జయాకరు మొదలగు మధ్యవర్తు లభిప్రాయములను తిరస్కరించెను. అనగా ప్రభుత్వ మట్టితీర్మానముల నామోదింపలేదు. మహాత్ముడు కాలయాపనచేయుటకు వ్యవధిలేక అరపార్టీలసెక్రటరీలు తమ అసమర్థను వెల్లడిచేసిన తరువాత 1922 సంవత్సరము ఫిబ్రవరి ఒకటవతేదీని రాజప్రతినిధి కొక లేఖను పంపియుండెను. మహాత్ముడు మిక్కిలి నిర్మలముగా తన స్వానుభూతిని తెల్పుచు తనయుద్యమవిధానమును లేఖలోవెల్లడి చేసెను. ఒకవారముదినములు గడువిచ్చి యీలోపున ప్రభుత్వ మట్టి యభిప్రాయములను వెల్లడిచేయకపోయినచో నిరాకరణ యుద్యమము ప్రథమున బార్డోలీలో ప్రారంభమగుననియు వెల్లడిచేసియుండెను. ఇట్టి క్లిష్టపరిస్థితులలో నొకవిషమస్థితి సంభవించెను. 1922 సంవత్సరము ఫిబ్రవరి 5 తేదీని యునైటెడ్ ప్రావిన్సులలో ఘోరక్పూర్ జిల్లాలోనున్న 'ఛౌరీచౌరా' అను

చిన్నగ్రామములో నొకప్రమాదము వాటిల్లెను. ఈప్రమాదము అప్పటి హిందూదేశపరిస్థితులను పూర్తిగా మార్చుచేసెననియే చెప్పవలసియున్నది. ఈ రాజధానియందలి ప్రజల కుదేకమధిక మయ్యెను. మోటస్వభావము కలిగినవా రగుటచే వారిలో జనించిన ఆవేశము నణచుకొనలేక నొకగాంధీయు మతనియమ మును సాగించుచు, పోలీసువారితో దగవులాడి దౌర్జన్యముగా నొకపోలీసు సబ్ ఇన్స్పెక్టరును 31 పోలీసులను స్టేషనులోనుంచి తలుపులను బిగించి, దానికి నిప్పుపెట్టిరి. అది వెంటనే మహా జ్వాలలుగా బ్రజ్వరిల్లెను. బయటపడుటకు మార్గములేక ఇన్స్పె క్టరు మిగిలినవారును అమంటలకు దాహతులైరి. దేశప్రజలకును నాయకులకును యీవిషయమును తెలిసిన వెంటనే భయో త్పాతము నొందిరి. మహాత్ముడిట్టి ఘోరకృత్యమునువిని చాల విచా రించెను. దేశమింకను దౌర్జన్యరాహిత్యమైన యుద్యమమునకు సిద్ధము కాలేదనియు, తనతత్వము ప్రజలకు విశదముగా బోధ పడలేదనియు నప్పటికి ప్రభుత్వనిరాకరణయుద్యమము నాపు చేసెను. ప్రభుత్వమునుండి లేఖారూపితమైన సమాధానమునకు వేచియున్న సమయములో నిట్టిప్రమాదము వాటిల్లినప్పు డుద్య మము సాగించినచో నింకను గొప్ప విరాటములు ప్రాప్తమగు నేమోయనుభయముచే యుద్యమము నాపుచేసెను. మహాత్ముని అభిప్రాయప్రకారము దేశమంతయు నేకీభావముగా బనిచేయుట కింకను కొంతకాలము పట్టునని ఆయన గ్రహించియుండెను. పరి స్థితులన్నియు తిరుగబడెను. యుద్యమమునకై చేసినయేర్పాటు

లకు భంగముకలిగెను. అప్పుడు ప్రభుత్వాధికారులు కఠినమైన చర్యను తీసికొన ప్రారంభించెను. ప్రజాతిరుగుబాటులను పూర్తిగా అణచివేయుటకు తగినయేర్పాటులను గావించెను. ఆసమయములో బార్డోలీప్రాంతములో చాలఅల్లరులు జరిగియున్నట్లు మనకు తెలిసినవిషయమే. ప్రజలకు ప్రమాదమైనదెబ్బలు తగిలియున్నవి. చాలమంది ప్రాణములను గోల్పోయిరి. పోలీసుఅధికారు లతిక్రూరముగా ప్రవర్తించియుండిరి. దేశములో చాల భాగములందు నానాభీభత్సవము జరిగినది. మార్చినెల 13 వ తేదీని ప్రభుత్వము మహాత్ముని పట్టుకొని ఆరుసంవత్సరములు జైలు నియమించిరి. ఇతనిజైలువార్త వినినతోడనే దేశములో కలవర మధికమయ్యెను. జైలుకు బోవుచు మహాత్ముడు దౌర్జన్యరాహిత్యమునే యెల్లపుడును గమనింపవలయునని ప్రజలను హెచ్చరించెను. దౌర్జన్యరాహిత్యమయిన యుద్యమములవలనే దేశమునకు మోక్షము చేకూరునని చెప్పెను. ప్రజాక్షేమము దానిపై నాధారపడియున్నదనియు జెప్పెను. ఇట్టి కష్టమయిన పరిస్థితులలో జూనునెల 7, 8, 9 తేదీలలో ఆల్ఇండియా కాంగ్రెసుకమిటీ కాంగ్రెసు ప్రెసిడెంటగు 'హకీం అజమల్‌ఖాను నొకకమిటీ నేర్పాటుచేయునట్లుగా గోరిరి. ఈకమిటీ దేశమంతయు తిరిగి ప్రజాపరిస్థితులను గమనించి నిరాకరణ యుద్యమమును మరియొకరూపకముగానైన ప్రచారములో బెట్టుటకు ప్రయత్నము చేయుమని కాంగ్రెసుకమిటీ అభిప్రాయము. ప్రభుత్వనిరాకరణ యుద్యమమునుమాత్రమును ప్రజలపై నాధారపడి సాగించుటకు

వీరంగీకరించియుండలేదు. మూడు సిద్ధాంతములను కేవలవ్యక్తిగతమునందే ప్రచారణలో బెట్టవలెనని వారభిప్రాయపడిరి. ... కాంగ్రెసునాయకుల సమావేశములో మరియొక తీర్మానమును కూడ చర్చించిరి. ఇది కౌన్సిలుప్రవేశమునుగూర్చినది. అప్పటి తీవ్రమైన దేశపరిస్థితులనుబట్టి, హకీమ్ అజ్మల్ఖాను, పండిత మోతీలాల్ నెహ్రూ, వి. జె. పటేలు మొదలగు ముఖ్యులయిన నాయకులు కౌన్సిలు ప్రవేశమువలన ప్రయోజనమధికముగా నుండునని తీర్మానములను సల్పిరి. కాని రాజాజీ డాక్టరు అన్సారీ, కస్తూరిరంగ అయ్యంగారు మొదలగువారీ అభిప్రాయమునకు వ్యతిరేకముగా నుండిరి. కౌన్సిలుప్రవేశము నిషేధించిన యెడల దేశపరిస్థితులు బాగుండునని వీరివాదము.

పిమ్మట గయాకాంగ్రెసులోగూడ నీవిషయమై చర్చజరిగి నపుడు చిత్తరంజనదాసు మొదలగు నాయకులకు రాజాజీయే అడ్డుతగిలెను. ఇతడు గాంధీపార్టీ ననుసరించి గట్టిగా వాదించెను. అప్పుడు నాయకుల వాగ్వివాదములవలన చిత్తరంజనదాసు కాంగ్రెసు ప్రెసిడెంటుగానుండి వెంటనే తనపదవికి రాజీనామా నిచ్చి 'స్వరాజ్యపార్టీ' అను దానిని స్థాపించెను. స్వరాజ్యపార్టీ యని మొదట బెంగాలులో చిత్తరంజనుడే ప్రచారించెను. ఇదిక్రమముగా వృద్ధిచెంది కాంగ్రెసునియమములకు ... మగుట ప్రారంభించెను. ఈసమయములో పండిత జవహార లాల్ నెహ్రూయును, అబుల్ కలం అజాద్ను జైలునుండి బయటకువచ్చిరి. వీరిరువురును శ్రమపడి కలహములను ...

పక్షములవారిని సఖ్యతజేసిరి. వెంటనే వీరు ఢిల్లీలో అఖిలభారత కాంగ్రెసునాయకుల సమావేశమేర్పరచి దానికి ఆజాద్ ప్రెసిడెంటుగానుండి యిరుపక్షములవారి కనుకూలముగా నుండు తీర్మానముల నేర్పాటుచేసెను. చిత్తరంజను మొదలగువారి తీర్మానమును స్థిరపరచిరి. కాంగ్రెసు నాయకులలో కౌన్సిలు ప్రవేశమునకై యిష్టపడువారు మున్ముందురాబోవు ఎలక్షనులలో బాల్గొనవచ్చునని తీర్మానము గావించిరి. మతసంబంధమయిన విషయములలో పట్టివారేమియు కలుగజేసికొనక ప్రత్యేకమయిన రాజకీయ విషయములనే పరిపాటింపవలయుననియు ఢిల్లీసమావేశములో తీర్మానించిరి. కాంగ్రెసులో బనిచేయుచున్న వ్యక్తులలో వోటధికారము గలవారు వోటునీయవచ్చునని వెల్లడిచేసి దీనికెవరు నాటంకము చేయరాదని చెప్పిరి. అప్పుడు కొంతమంది కాంగ్రెసునాయకులు ఎన్నికలలో బాల్గొనిరి. కాని అన్నిచోట్లను కాంగ్రెసునకు సంపూర్ణమయిన జయముకలుగలేదు. మహాత్ముడీతీర్మానమునంగీకరింపక పోయినను, ఎన్నికలలో నాయకులకు సహాయపడునట్లు ప్రజలను హెచ్చరించెను. కాంగ్రెసులో భేదాభిప్రాయములుకలుగుటాయన కెంతమాత్రము నిష్టములేదు. దేశక్షేమమునకై పాటుపడు మహావీరుడుగాన ప్రజాభ్యున్నతికై శ్రమపడుచుండెను. కాని కాలచక్రము తిరుగుచున్నకొలది దేశచరిత్రలో మార్పులను మనము గమనింపకలుగుచుంటిమి. ఇట్టి మార్పులకు మనమే ఆశ్చర్యపడుచుంటిమి. రమారమి గయా కాంగ్రెసు జరిగిన 15 సంవత్సరముల తరువాత రాజాజీ తన

ఽభిప్రాయములను మార్చుకొని గాంధీ మొదలగు మహానాయకులకు కౌన్సిలు ప్రవేశ మత్యావసరమని నచ్చచెప్ప పరిస్థితులు వచ్చెను. అప్పుడు కాంగ్రెసును మఱియొకదారిలో నడపుటకు ప్రయత్నముచేసి సఫలమనోరథుం డయ్యెను. 1937 సంవత్సరములో కాంగ్రెసు అన్ని చోట్లను యెలక్షనులలో గొప్పదిగ్విజయమును గాంచెను. మంత్రిపదవులను ప్రతిరాజధానిలోను కాంగ్రెసునాయకులే భరించవలయునని రాజాజీ గొప్పపట్టుదలతో పనిచేసెను. గత యిన్నిసంవత్సరములనుండి కౌన్సిలుప్రవేశము వలన కాంగ్రెసు నియమములు చెడునని ఘంటాపదముగా వారించిన వ్యక్తినే 1937 సంవత్సరము వచ్చునరికి తన అభిప్రాయమును మార్చుకొని, దేశనాయకు నభిప్రాయంకూడ మార్పు కలుగునట్లుచేసి కౌన్సిలు ప్రవేశించుటంతటి మహాపాపకార్యము మఱియొకటిలేదని చెప్పిన సత్యాగ్రహి తనశరీరశ్రమకోర్చి కాంగ్రెసు జయముగాంచినవెంటనే మద్రాసురాజధానిలో ప్రథమ మంత్రిగా బయటపడెను. ఇతనిజీవితములో నిది చాల గొప్ప వింత.

ఈమార్పునకు కారణమేమై యుండును. పదవియందున్న కాంక్షచే నిట్లు గావించెనా! లేక యుద్యమమున కిది సహాయమగునని చేసెనా! అను విషయములు దేశములోబయలుదేరెను లోకులు కాకులన్నట్లు ప్రజ లనేకరీతులుగా జెప్పుకొందురు అంతమాత్రమున మనము స్థిరపరచరాదు. మొదటనుండియు కౌన్సిలు ప్రవేశ మెంతమాత్ర ముపయోగపడదనియు, కౌన్సి

లును, లెజిస్ లేటివులు పాపమిలితమయిన బురదగుంటలనియు, ఆస్థానములలోనున్న దేశనాయకుల వివేకము చెడుననియు ప్రచారముచేసినవ్యక్తి తుదకు 1937 సంవత్సరమున మెద్రాసు లెజిస్ లేటివు యెసంబ్లీలో ప్రధానమంత్రిగా వచ్చెను. ఈపదవి శాశ్వతముకాదనియు, ప్రభుత్వముతో కాంగ్రెసునకు అభిప్రాయభేదములు కలిగిననాడుగాని, కాంగ్రెసుయుద్యమము తీవ్రముగా ప్రచారములోనున్నపుడుగాని తనపదవిని వదలివలసియుండును. ఏనాడు కాంగ్రెసుఆజ్ఞ చేయునో యానాడే పదవిని వీడవలసియుండును. ప్రథమమునుండియు హృదయపూర్వకమయిన తన నిరూపమకమునకు భంగముకలుగును. ఇట్లుజరుగనినాడు "రాజాజీ" ప్రజాదృష్టిలో మఱియొకవిధముగా నుండవనిన్నే తలంపవలెను. విశేషమయినజ్ఞానముగలవాడును, మఱియు ప్రపంచ మనుభవమున్నవాడు నిట్టి యాకస్మికమయినమార్పును తనజీవితములో కలుగజేసికొనుటకు దగినంతకారణము లుండకపోవు. కాంగ్రెసున కనుకూలముగానున్నపుడే యిట్టిమార్పున కంగీకరించెనని మనము గ్రహింపకతప్పదు.

మహాత్మునికూడ నీవిషయములో ప్రశాంతముగా నంగీకరింపజేసెను. ఇతడుచెప్పిన విషయములు కాంగ్రెసునకు వీలుగ నుండబట్టియే మహాత్ము డంగీకరించెను. 1937 సంవత్సరమున కాంగ్రెసునాయకులందరును దేశమంతటను ప్రచారముచేసి ప్రజలకు బోధనలుచేసి గట్టిగా పనిచేసియుండుటచే సర్వత్ర దిగ్విజయముగాంచెను. అంతకుముం దిట్టిజయమును గాంచలేదు.

అప్పుడు మహాత్ము డంగీకరించియుండలేదు. పిమ్మ డంగీకరించెను. మఱియొకవిషయ మాలోచించవలసియున్నది. 1922 సంవత్సరములో గయాకాంగ్రెసు సమావేశములో చిత్తరంజను మొదలగునాయకులు కౌన్సిలు ప్రవేశము చాల యవసరమని చెప్పినపుడు 'రాజాజీ' మిగిలినగాంధీపార్టీతో నడ్డురాక అప్పుడే ప్రజారంజకమయిన ప్రయత్నములుచేసియున్నచో 1937 సంవత్సరమునాటికి కాంగ్రెసున కుపకారము కలిగియుండుననియే ప్రజాభిప్రాయము. ప్రతిదేశనాయకుడును దేశమునకు సేవచేసి ప్రజాక్షేమమునకై పాటుపడును. కాని అన్యథా ప్రవర్తింపడు. దీనికై వారికున్న సర్వమును త్యాగముచేసి యుండిరి. రాజకీయమధ్యమున ప్రతివిషయమును వారు తీవ్రముగా చర్చించిగాని అమలులో బెట్టరు. వారు మిక్కిలి అనుభవశీలులు. ప్రభుత్వవిధానములను గ్రహింపగలశక్తిగలవారు. ఇతరదేశములయొక్క ప్రభుత్వవిధానములను చక్కగ పరిశీలింపగలశక్తిగలవారు. ఏకాలమున కెట్టి పరిస్థితులు దేశములో నుద్భవించుచుండునో వాటినిబట్టి సమయానుకూలముగా ప్రజానుకూలమయిన కార్యములను చేయుచుండును. వీరికార్యములను మనము తొందరగా ఖండించుట చాల ఆశోచ్యమనియే తలంచవలెను.

రాజాజీ యిప్పటికి రాజకీయవిషయములలో శరీరశ్రమ అధికముగా నుండియు నతని యుద్దేశములు ప్రశాంతముగా దేశమునకు వెల్లడిచేయుట కష్టతరముగా నేయున్నది. కౌన్సిలుప్రవేశమయినతరువాత రాజకీయములో గొప్పమార్పులను కలుగజేసి

ప్రజలు సుఖపరులుగా నుండుననియే యతడు తలంచినను, కొన్ని కార్యములు నిషేధించినవి. ప్రస్తుతపరిశ్రమలో గష్టముతోగూడిన శ్రమతప్పుటలేదు. గొప్పదేశోద్ధారకుడని పేరుగాంచుట కితనికి గుతూహలమున్నది. రాజ్యాంగవిధానము కాన్స్టిట్యూషనల్ రీతిగా ప్రజలకు జూపి స్వతంత్రపరిపాలన కనుకూలముగా నున్నదని తెలియపఱచుట కితడు గొప్పప్రయత్నములను* గావించుటకు బ్రయత్నముచేసెను. ఇది అవిఘ్నముగా సాగుటలేదు. ఇతరకారణములవలన వీటికిభంగము కలుగవచ్చును. కాని ఇప్పటి ప్రవర్తనను బట్టి నేషనలుపరిస్థితులలో నితని భావములు స్ఫుటముగా దెలియుచున్నవి. ఇప్పటికి నితని వ్యాసములను మనము పత్రికలలో జదువుచున్న యితని హృదయపూర్వకమయిన అభిప్రాయములు మనకు తెలియును. హృదయపూర్వకమయిన వానినే మనము గ్రహింపక తప్పదు. మఱియొకవిధముగా తలచుటకు ప్రజలు కొన్ని కారణములను తెల్పుచుండిరి. నిష్పక్షపాతబుద్ధితో అందరిని సమభావముతో జూచి అన్నిరాష్ట్రములలోని ప్రజలకు సదుపాయములు జరుగునట్లు దేశనాయకులు కార్యనిర్వాహణము చేయవలసియుండును. అప్పుడే నాయకుని నిజాభిప్రాయములు ప్రజలకు బోధపడును. ప్రజలయొక్క క్షేమమునకు భంగము కలిగినట్లు గనిపించినయెడల ప్రజలలోనే తిరుగుబాటు కలుగును. స్వతంత్రజీవనమునకై ప్రభుత్వముతో బోరాడునప్పుడు ప్రజాకలహములు బయల్పడరాదు. దీనికి ప్రజలును నవ్య నాయకులు కారకులై యుందురు. దేశనాయకులలో

చాలనుంది తమకున్న సర్వమును గోల్పోయి సేవకై శరీరమును శ్రమపెట్టి అనారోగ్యమువలన ప్రాణములనువీడిరి. వీరుచనిపోవు నపుడు వారికున్న ఆస్తియంతయు దేశమునకై వినియోగించిరి. వీరిత్యాగము నమాన్యమని చెప్పవలసియున్నది.

గాంధీతత్వమును పూర్తిగా మొదటినుం డవలంభించి కేబినటుతో ప్రధానమంత్రిపదవినొందినవాడు 'రాజాజీ' యొకడే! ఇతరనాయకు లెవరును ఇట్టిపదవిలో లేరు. ఒకవేళనున్నను వీరు గాంధీతత్వమున కభిప్రాయభేదములు కలిగినవారే! కేబినటులో నుండి గొప్పగౌరవమును సంపాదించవలయునని రాజాజీ అభిప్రాయము. ఒకఅధికారములోనుండి గౌరవమును ఆధిక్యతను గడించుట ఘనకార్యముకాదని కొన్నిసంవత్సరములనుండి బోధించిన రాజాజీ నేడదే అభిప్రాయమును ప్రధానముగా నాసించి పనిచేసెను. ఇదికొంతవరకు వ్యక్తిగతమయినమార్పును సూచించుచున్నదనియే మనము తప్పక గ్రహింపవలయును. మొదటి నుండియు సర్దారు వల్లభాయిపటేలు, రాజేంద్రప్రసాద్ రాజాజీతో సమముగా కౌన్సిలు ప్రవేశమునకు వ్యతిరేకముగాబోరాడి యుండిరి. ఆనియమముమీదనే యదివరకును ప్రయత్నము చేసియుండిరి. ప్రవేశము కావలెనని కాంగ్రెసు యేకగ్రీవముగా బలికినపుడుకూడ వీరడ్డుచెప్పక దేశనాయకు నభిప్రాయప్రకారమునే యనుచరించిరి. పదవిలోనుండకయే దేశప్రాముఖ్యత నొందవలయునని వీరభిప్రాయము. ఆవిధముగానే వీరు పేరునుగాంచిరి. సర్దారు తానను కొన్నప్రకారము తనవిధి యని కార్య

దీక్షతో బనిచేసెను. రాజేంద్రప్రసాద్ ప్రాణాపాయమయిన సమయములో దనశరీరసుఖమును ద్రోచిపుచ్చి భూకంపమువ నష్టపోయిన జనములకై విచారించి వారికై అమితకష్టము లను భవించెను. రాజాజీ ప్రధానమంత్రిపదవిలోనుండగ యాపదవి యొక్క గౌరవమును చాలచక్కగ కాపాడెను. తన సమకాల కులమీాదను, ఇతరకులమీాదనుకూడ తన అధికారమును చూప కలిగెను. ఇతరరాష్ట్రముల మంత్రులుకూడ నింతప్రగల్భముగా నధికారమును చూపియుండలేదు. ఈపదవిలోనుండ సమానప్రజ్ఞ నేచూపకలిగెను. తనమేధాశక్తి వలనను తనయొక్క నియమిత వ్యక్తిగతమయిన రాజకీయలక్షణములచేను తన అధికారమును చూపి రాజ్యాంగవిధానములో బ్రజల కనుకూలమయిన మార్పు లను చేసెను.

గాంధీతత్వము ననుసరించి యేకభావముతో బనిచేయు నాయకులందరిలోను రాజాజీ గొప్పమేధావంతుడు. రాజ్యాంగ విషయములలో తనబుద్ధిబలము నుపయోగించి యుద్యోగవిధా నములను చెప్పుచుండెను. వీటిని నడపుటకు సమర్థుడు సర్దారు వల్లభాయిపటేలు. వీరిద్దరును గాంధీసమూహమునకు ముఖ్యు లని చెప్పవలసియున్నది. రాజాజీ బహుసామాన్యమయిన జీవన మునేయును. సామాన్యకుటుంబీకునివలె ప్రవర్తించును. భేషజ ము [illegible] కార్యములన్నియు స్వయముగా జేసుకొనును. మ ద్రాసు లెజిస్లేటివు అసెంబ్లీ ప్రధానమంత్రిగా నున్నపుడుకూడ తనవస్త్రములను తానే స్వయముగా నుతుకుకొనెను. స్వవిషయ

ములో నెంతమాత్రమును గర్వములేక ప్రవర్తించును. ఇతని నిర్మలస్వభావములో గొప్పదయాధిక్యత యున్నది. ఇది మనము కొనియాడదగిన విషయము. మఱియు రాజాజీ మాట్లాడునప్పు డా విషయమును సంపూర్తిగా విమర్శించి మాట్లాడును. ఎదుట వారు తప్పునుపట్టుట కవకాశమునీయడు. ఇతని పదగుంభనము కోటచుట్టూనున్న గోడవలె నభేద్యముగా నుండును. భాషాపరిజ్ఞాన మధికముగా నుండుటచే దన అభిప్రాయములను అతిసులభశైలిని చెప్పి విశదముగా జెప్పగల శక్తి గలదు. ఒకఅంశమందలి విషయములను క్లుప్తముగా జెప్పగలుగును: సంక్షిప్తమైన భాషతో విషయములను విశదముచేయును. అనేకవాక్యములను చెప్పుచోటను ఒక్కవాక్యములో నర్థమంతయు నుండునట్లు మాట్లాడకలుగును. పదార్థము చెడకొండగ మాట్లాడు మితభాషి. ఇతడు మాట్లాడునప్పుడు వినుట కెంతయో సుఖముగా నుండును. అలంకారపూరితమగుభాషను మాట్లాడుచుండును. ఇతనికి రెండుమూడుభాషలలో పరిపూర్ణమయిన జ్ఞానముకలదు. అరవము, హిందీ, ఆంగ్లేయములలోను బహుచక్కగా మాట్లాడ గలడు. ఈమూడుభాషలలోను సాధారణముగా బహిరంగమయిన రాజకీయసభలలో మాట్లాడుచుండును. ప్రతిభాషలోను తనమనోభావములను పూర్తిగా ప్రజలకు వెల్లడిచేయుశక్తిగలదు. అనవసరమయిన ప్రసంగములనుచేయడు. అవసరము లేనిమాటల నుపయోగింపడు. ఇతడు మాట్లాడు ప్రతిమాటయు నర్థముగ డును. ఎదుటివారికి బోధపడును. మఱియు [illegible]తభాషి.

డో నంతజాగ్రతగా వ్యాసములను పత్రికలలో వ్రాయును. ఇతని వ్రాతలలో గొప్పభావసూచకము లగుపించును. ఆక్షేపణ చేయుటకు తావివ్వడు. తొట్రుపాటు కనిపించదు. మహాధైర్యముతో వ్యాసములను వ్రాయును. ఇతనిభాషాపరిజ్ఞానమువలనను వ్యాసప్రచురణవలనను మనమొకవిషయమును తప్పక గ్రహింపగలుగుదుము. ఇతడు రాజకీయనేత్రయే గాకున్నచో గొప్ప విద్వాంసుడై దేశమందలి భాషను పరిశోధించి ప్రజలకు చాల యుపకారము చేసియుండెడివాడు. గొప్పగ్రంథముల వ్రాసియుండును. వీనికొకతార్కాణము తెలుపగలము. ఇతడు జైలులోనుండగా నొకడైరీని వ్రాసియుండెను. దీనిని ప్రతిరాష్ట్రములోను ఆరాష్ట్రసంబంధమయిన భాషలోనికి తర్జుమాచేసి యుండిరి. దానిని మనమొకసారి చదివినచో నితనియొక్క నియమితమయిన జీవితము నెట్లుగడుపుచున్నదియు మనకు గ్రాహ్యము కాగలదు. కాలమును వ్యయపరచకుండగ పొద్దుటనుండి సాయంకాలమువర కతడుచేయు కార్యక్రమము మనకు తెలియును. గ్రంథపఠనముచేయును. దైవారాధనకై కొంతకాలముగడుపును. రాజకీయసంబంధమయిన విషయములకు చాలకాలమును నియమించును. ఇతరదేశములయొక్క ప్రస్తుతరాజకీయ పరిస్థితులను తెలిసికొనుటకు కొంతకాలమును నియమించును. మధ్యమధ్య కాన్స్టిట్యూషనల్ వ్యవహారములను చక్కబెట్టుచుండును.

ముఖవర్చస్సునుబట్టిచూడ రాజాజీ బహునిగూఢమైన స్వభావముగలవాడని గ్రహింపవచ్చును. బహుతీక్ష్ణమయిన

నేత్రదృష్టి కలిగినవాడు. నేత్రములకు దళసరిదైన నల్లని గ్లాసు లేనిచో యితనిదృష్టి మిక్కిలి తీవ్రముగా నుండును. పై ధరించిన కళ్ళగ్లాసులవలన యితనిదృష్టి తీవ్రతను మనము సామాన్యముగా గ్రహింపలేము. ఇతనికలసిమాట్లాడువారికి తనమనస్సులో నెట్టిఅభిప్రాయములు ధారాళముగా ప్రవహించుచున్నవో గ్రహింపలేక బాధపడుదురు. తరచు యితనితో నుండువారికి కూడ యిట్టికష్టము కలుగుచుండును. బయటకువెళ్లిచూచువారికి యితనిమనస్సులో నభిప్రాయములు గ్రహించుట దుర్లభము. కొన్నిసమయములలో నచేద్యమయినదృష్టి ప్రాభల్యమును ప్రచురింపచేయును. ఇట్టివి సామాన్యులేరికిని యర్థముకాదు. గంభీరమయిన భావస్ఫురితమయిన మాటలను గంభీరస్వరముతో స్పష్టముగా మాట్లాడకలుగు నభ్యాసము కలవాడు. ఎదుటవారభిప్రాయములను బహుసూక్ష్మబుద్ధితో గ్రహింపగలశక్తిగలవాడు. వారిమనస్సునకు బాధకలుగజేయకుండగ ప్రశాంతమైన జవాబులు చెప్పగల మేధాశక్తియున్నది. గాంధీమహాత్ముడు దేశనాయకుడు. ఇతనిని రాజాజీ గురుభావముతో గౌరవించును. అతనితత్వమును బహువిధానముగా గ్రహింపకలిగెను. అతనిప్రవర్తన అసామాన్యమని గ్రహించి సదా యతనిమార్గమువనే నడచుకొనవలెనను యభిలాషగలవాడు. ప్రజాశాంతమును కలుగజేయుచు దౌర్జన్యమయిన ప్రజాకార్యములను ఖండించుటకు ప్రయత్నముచేయును. ఇదియే గాంధీయొక్క మూలప్రయోగము. నూతనమయిన అభిప్రాయములు ననుచరణలో నుంచుటకు

నాయకులసలహా లేనిదే రాజాజీ ప్రయత్నముచేయుటకు సాహసించడు. వృత్తిగావాసనను కోల్పోయినచే మంచి వాక్చాతుర్య మాధుర్యము సల్లాపమునో ప్రజల హృదయముల కత్తుకొనుచున్నాడును. మంత్రిపదవిలోనుండగ తనబుద్ధికి దోచినట్లు యితరుల సలహాలేకుండచేసిన కార్యములు చాలనున్నవి. వీటిని ఖండించిన వారికి తగుసమాధానముచెప్పుచు నవి ప్రజల కెట్టియుపయోగమునిచ్చునో వెల్లడిచేసెను. తనహృదయపూర్వకమయిన అభిప్రాయములను వెల్లడించుచు ప్రజారంజకముగానున్నచో వాటిని త్వరలో నాచరణలో బెట్టుటకు ప్రయత్నము చేయును. నిశ్చయము చేసినమాత్రమున కార్యభిన్నము గావింపక పట్టుదలతో కార్యసాఫల్యముచేయును. ఇదియే యితనియొక్క ప్రభావము. స్థిరత్వమయిన మనోవాంఛను చెల్లించుకొనుస్వభావము కలిగియుండెను.

ఆల్ యిండియాకాంగ్రెసుకమిటీకి రాజాజీ ప్రొహిబిషన్ డిపార్టుమెంటునకు సెక్రటరీగా యుండెను. మహాత్ముడు కాంగ్రెసులో కొన్నిశాఖలను నియమించి వాటికి ప్రత్యేకముగా కమిటీలను యేర్పాటుచేసి మరల వీటికి ముఖ్యమయిన నాయకులను సెక్రటరీలగావేసెను. ఇందు ప్రొహిబిషన్‌శాఖకు రాజాజీని సెక్రటరీగా నియమించిరి. అనగా దేశములో ప్రజల పెక్కుమంది మద్యపానముచే ధనవ్యయముచేయుచు కాలము బనులను పాడుచేయుచున్నారు. మద్యపాననిషేధమునకై రాజాజీ చాలశ్రమపడి ప్రతిరాష్ట్రములోను బనిచేసెను.

ఇందు ముఖ్యముగా [illegible] చేసి నవని యనుమానము [illegible] చెయున్నది. [illegible] స్వదేశప్రదేశములలో [illegible] వాలంటీర్లను నియమించి అహోరాత్రములు మద్యపానము చేయు ప్రదేశములలో పికెటిం గుచేయించెను. [illegible] జరిగినచోట సమాధానముచే వాటి నణచివైచెను. విదేశవస్త్రములను బహిష్కరింపవలెనని అన్ని షాపుల దగ్గరను పికెటింగు విశ్రాంతిలేక సాగించెను. ఇతడు సర్వత్ర ప్రచారము చేయుచు అన్నిచోట్లను పికెటింగు క్రమముగా జరుగుచున్నది లేనిదియు గమనించుచుండెను. పికెటింగు దౌర్జన్య రాహిత్యముగా జేయు విధానమును వాలంటీర్లకు బోధచేయుచుం డును. అతివమంచి ప్రచారము చేయుచు అపారమయిన శరీర శ్రమకోర్చి యుద్యమమునకు జయప్రదము గావించుటకు సర్వ ప్రయత్నములను చేసెను. తాను నియమించిన ప్రదేశములనుండి రిపోర్టులను తెప్పించి యాకమిటీకి తన అభిప్రాయముతో బంపి కమిటీ యనుమతితో బహిష్కారము సాగించెను. గాంధీనియ మములలో విదేశవస్త్రబహిష్కరణ మొకటియైయున్నది. దేశ ములో ననేకచోట్ల విదేశవస్త్రములు తగులబెట్టుటకూడ మన మెఱుంగుదుము. స్వదేశవస్త్ర [illegible] పెక్కుచోట్ల వెల సెను. ప్రతియింటను రాట్నములమీద నూలువడకుట ప్రారం భించిరి. ఈవిషయములోగూడ రాజాజీ గొప్పశ్రద్ధవహించి పని చేసెను. ఇందుకు ముఖ్యముగా 'తిరుచెంగోడ్' అను ప్రదేశములో గాంధీ ఆశ్రమమును నియమింపజేసెను. ఈఆశ్రమములో ఖాదీ

మంది రాట్నములమీద పనిచేయుచు నూలు వడకుచుందురు. రాజాజీ ప్రోత్సాహమువలననే ఈ యాశ్రమము మంచివృద్ధిలో నుండెను. ఖాదీవస్త్రము ఎక్కువెక్కువగా తయారగుచున్నది. ఇతరచోట్ల కిక్కడనుండియే సరఫరాయగుచున్నది. ఈ ఆశ్రమములో చిన్నవారు, పెద్దవారు, స్త్రీలుకూడ పనిజేయుచుండిరి. ఇక్కడ పనిజేయువారికి విద్యాభ్యాసముకూడ చేయుచుండిరి. దేశ పరిస్థితులనుబట్టి మనదేశమునకిని హిందీ భాష ముఖ్యము గాన ఈ ఆశ్రమములో హిందీభాషను ముఖ్యముగా నేర్పుచుండిరి. ఈ ఆశ్రమము నెలకొల్పుటకు రాజాజీ కారకుడు. సర్దారుపటేలు కూడ నిట్టి ఆశ్రమములను వృద్ధిజేసెను. గొప్ప కార్యదీక్షతో బని జేసియుండెను. గాంధీమహాత్ముడు దేశములో రాట్నప్రవేశమును గావించినతరువాత పరదేశములలో అనగా మాంచెస్టరు మొదలగు ప్రదేశములలోనున్న గొప్ప మిల్లులన్నియు మూలబడి నవి. ఆమిల్లులలో బనిజేసినవారికి పనిలేక మలమలమాడిపోయిరి. ఆదేశములలో కొన్ని మిల్లులు ది గొప్పనష్టమైనది. మన దేశములోకూడ స్వదేశీవస్త్ర మమితముగా తయారులోనున్నది. విదేశవస్తువులు తగ్గిపోయి స్వదేశీయమగుచున్న వస్తువులు బయలు దేరినవి. దేశనాయకుడు పూనుకొని ఆచరణలో బెట్టుటచేతను రాష్ట్రనాయకులు శక్తిసామర్థ్యముల నుపయోగించి పనిచేయుటచేతను పై యుద్యమములన్నియు నింతవరకు జయప్రదముగా జరిగియున్నవి.

ఇంకను రాజాజీ మద్రాసు లెజిస్లేటివుయెసంబ్లీలో ప్రధానమంత్రిగనుండి యుండగా చేసిన రాజ్యాంగవిధానమునుగూర్చి కొంతవరకు వ్రాయుచుంటిమి. మొదట కొన్ని సంవత్సరముల వరకు లోకలుసెల్ఫుగవర్నమెంటు రాష్ట్రమంత్రులక్రిందనుండి లెజిస్లేటివుకౌన్సిల్సు అనుపేరుతో నడచుచుండెను. ఇటీవల 1937 సంవత్సరమునుండి లెజిస్లేటివుయెసంబ్లీలని పేరుతో నడపుచుండిరి. 1935 సంవత్సరపు ఆక్టుప్రకారము 1937 సంవత్సరములో యెసంబ్లీయెన్నికలు ప్రారంభమాయెను. ఆయాక్టుప్రకారము యెసంబ్లీలలో ప్రవేశమున్ననేగాని కాంగ్రెసున కుపయోగము కలుగదనియు మిగిలిన యితరకార్యములెన్నియోచూపి రాజాజీ గాంధీ మొదలగువారిని సమాధానపరచి యేకగ్రీవముగా నడచునట్లు తనశక్తినంతయు నుపయోగించి పనిచేసెను. ప్రతిరాష్ట్రములోను కాంగ్రెసునాయకులు ప్రచారముచేసి గట్టిగాపూనికొనిరి. దానిపై అన్నిచోట్లను కాంగ్రెసు జయముగాంచెను.

ఈయెన్నికలలో రాజాజీ పూర్తిగాపాల్గొని యూనివర్సిటీ వోట్లద్వారా యెసంబ్లీమెంబరుగా నిలబడెను. ఇందులో జయము గాంచి యెసంబ్లీలో ప్రవేశించెను. ప్రతిరాష్ట్రములోను యెసంబ్లీలో కాంగ్రెసుమెజారిటీయుండెను. మద్రాసులెజిస్లేటివు ఎసంబ్లీలో కాంగ్రెసుపార్టీకి రాజాజీ నాయకుడయ్యెను. అనగా నాయకుడు చెప్పినట్లు తక్కినకాంగ్రెసుమెంబర్లు ప్రవర్తింపవలసియుండును. అక్కడ ప్రధానస్థానమును సహజముగా రాజాజీయే యాక్రమించవలసి యుండును. సాధారణముగా ప్రతియెసంబ్లీలోను ముగ్గురుమంత్రు లుందురు. అందు ప్రధానమంత్రిగా

రాజాజీని యెన్నుకొనిరి. తుద కితనికోరిక నెరవేరెను. మద్రాసు యసంబ్లీప్రధానమంత్రి రాజాజీ అయ్యెను. రెవెన్యూమంత్రి మన ఆంధ్రదేశమునుండి వెళ్ళిన టంగుటూరు ప్రకాశముపంతులు. న్యాయవాదమంత్రి డాక్టరు సుబ్బరాయన్. వీరుముగ్గురునుకూడ మిక్కిలి ప్రజ్ఞావంతులే. టంగుటూరు ప్రకాశముపంతులు ఆంధ్రదేశమున కాంగ్రెసునాయకులలో నొకడు. మఱియొకనాయకుడగు బులుసు సాంబమూర్తిగారు యసంబ్లీస్పీకరుగా నియమింపబడెను. కాంగ్రెసుపార్టీ యేకీభావముతో బనిచేయుచు ప్రతిరాజకీయవిషయములోను నాయకునిసలహాపై ప్రవర్తింపవలయునని తీర్మానము గావింపబడెను.

ఇందుకు వ్యతిరేకముగా నడచువారికి యసంబ్లీలో స్థానములేదనియు, మఱియు నేసమయములోనైనను కాంగ్రెసుపార్టీని ఆస్థానమును పదవులనువీడి బయటకు రావలసినదిగా అఖిలభారతకాంగ్రెసుకమిటీఆజ్ఞ యైనయెడల వీరావిధముగా జేయవలయునని తీర్మానములు జరిగినవి. అనగా వీరందరు యసంబ్లీలోనికి ప్రవేశించినను కాంగ్రెసు నియమములకు బద్ధులైయుండవలెను.

మఱియు లోకలుసెల్ఫ్‌గవర్న్మెంటులో చాలడిపార్టుమెంటులున్నవని మనకు తెలియునుగదా! సాధారణముగా నీడిపార్టుమెంటులన్నియు ముగ్గురుమంత్రిలును సమముగా బంచుకొని పనిచేయుచుందురు. కాంగ్రెసుపార్టీ అధికారములోనికివచ్చినవెంటనే మంత్రులకు జీతములు హెచ్చుగానున్నవనియు, వానిని తగ్గింపవలయుననియు తీర్మానముచేసిరి. రాజాజీయే యీ

విషయములో గట్టిగా పనిచేసెను. ఇతనికి [illegible] మంత్రులు. వేల [illegible] జీతములను తీసుకొనుచుండిరి. పిదప [illegible]నికి మార్చిరి. ఇంతకు హెచ్చుజీతము అవసరము లేదని చెప్పిరి. రాజాజీ ప్రధానమంత్రి గాన ముఖ్యమయిన రెండు డిపార్టుమెంటులను తాను తీసికొని మిగిలినవాటి నిద్దరు మంత్రుల కిచ్చెను. రాజాజీ తీసికొన్నవాటిలో మొదటిది ఫైనాన్సు అనగా రివిన్యూ డిపార్టుమెంటు. ప్రతిసంవత్సరం ఎంతరాబడి వచ్చుచున్నదియు నీ ధనము నెట్లు వినియోగింపవలసినదియు, రాబడి నెట్లు వృద్ధిచేయవలయునను విషయము లితని యధికారములో నుండును. రెండవది హోమ్‌డిపార్టుమెంటు. అనగా పోలీసుశాఖ. మెజిస్ట్రీరియలు శాఖ. యివిరెండునుకలిసి హోమ్‌డిపార్టుమెంటగును. పోలీసు ఉద్యోగస్తులు చేయుపనులు, వారిజీతములు, ప్రమోషనులు మొదలయినవన్నియు నితడు చూచును. వీటిలో కావలసినమార్పులు చేయుట కితనికధికారమున్నది. మిగిలినమంత్రులయొక్క డిపార్టుమెంటులలో మార్పులకితడే సలహానీయవలెను. సర్వాధికారమును ప్రధానమంత్రికే యున్నది. ఎసంబ్లీసభలకు గవర్నరు వచ్చుచుండును. ఇతడు రాష్ట్రప్రతినిధి కాబట్టి యెసంబ్లీపై సర్వాధికార మితనికున్నది. యెసంబ్లీగావించిన కొన్నితీర్మానములు ప్రభుత్వమునకుగాని ప్రజలకుగాని యనుకూలముగా లేకపోయిన యితడు వాటిని రద్దుచేయవచ్చును. రాజాజీ ప్రధానమంత్రిపదవిలోనుండి యీపదవియొక్క గౌరవమును గొప్పగా జూపెను. తనకున్న అధికారమును పూర్తిగా వినియోగించుటకు

ప్రయత్నము చేసెను. దేశములో ప్రశాంతమును కలుగుజేయుచు పోలీసుడిపార్టుమెంటు సక్రమముగా బనిచేయుచున్నది లేనిది యితడు చక్కగపరిశీలించి తగినచర్యను తీసుకొనుచుండెను. ధర్మమునకు వ్యతిరేకముగా బ్రవర్తించి దేశపరిశాంతమును చెడగొట్టినవారిని శిక్షించుటలో నితడెంతమాత్రమును వెనుదీయలేదు. కాంగ్రెసునకు సంబంధించిన వ్యక్తులైనను అధర్మముగా బ్రవర్తించినచో శిక్షార్హులని చెప్పెను. అట్లు చెప్పుటయేగాక శిక్షలను విధించెను. చీరాల పేరాల ప్రదేశములలో జరిగిన అల్లరులకు తీవ్రమయిన చర్యలను తీసికొనెను. పోలీసు ఉద్యోగస్తులక్రమముగా బ్రవర్తించినట్లు తెలిసిన వెంటనే అధికారులను కఠినచర్యలను తీసికొనమని యాజ్ఞయిడెను. ఈడిపార్టుమెంటులో గొన్నిమార్పులనుచేసి చాలమంది అధికారులకు స్థానచలనము కలుగజేసెను. దీనివలన ప్రజాక్షేమ ముండునని యితని యభిప్రాయము.

రాజాజీ ప్రధానమంత్రిపదవిలో నుండియు కాంగ్రెసు నియమములను వీడలేదు. కాంగ్రెసుయుద్యమములకు భంగము కలుగనీయలేదు. మద్యపాననిషేధమును గురించి గొప్పగా బని చేయుట ప్రారంభించెను. రాష్ట్రములో బూర్తిగా మద్యపానమును అఱికట్టవలయునని ప్రయత్నముచేసెను. ఆబ్కారీ డిపార్టుమెంటును పూర్తిగా దీసివేయుటకు బ్రయత్నములుచేసెను. ఈ డిపార్టుమెంటువలన ప్రభుత్వమున కెక్కువరాబడి వచ్చుచున్నది. ఈరాబడిని మఱియొకవిధముగా వచ్చుట కేర్పాటుచేసెను. దీని కై

సేల్సుటాక్సును నియమించెను. అనగా వర్తకముమీదవచ్చు లాభముమీద పన్నునువిధించెను. సేల్సుటేక్సు డిపార్టుమెంటును నూతనముగా స్థాపించెను. నెలకు పదివేలరూపాయలు గడించు వర్తకునికే సేల్సుటేక్సుయున్నది. మిలిగిన సామాన్యవర్తకుల కదిలేదు. ఇటీవల నీటేక్సులో గొన్నిమార్పులు జరిగియుండ వచ్చును. ప్రభుత్వమునకువచ్చు ఆదాయము నడిపోకుండగ నీటేక్సు నొకదానిని కల్పించెను. ఇది ప్రజలకు బ్రతికూలముగా లేదనియే చెప్పవచ్చును. ఎందుచేతనన ఒక్కవాణిజ్యముచేతనే యధికలాభములు చేకూరును. ఇట్టిలాభముపై పన్నువిధించుట సంభవముకాదు. మద్యపాననిషేధములో రాష్ట్రమంతయు గట్టి దిట్టముగా బనిచేయుటకు బూనికొని ప్రజాసుఖమునకై బాటు పడెను. రాష్ట్రములోనున్న జిల్లాలన్నిటిలోను సేలంజిల్లాలో గొప్పగా పరివసానముజరిగినది. అక్కడనున్న కల్లుదుకాణములు సారాయిదుకాణము లన్నిటిని కట్టివేయించెను. ప్రజలు మద్యపాన ములను పూర్తిగా వినర్జించిరి. ప్రచారము జయప్రదముగా జరి నది. కాని యిది చాలకాలము నిలబడలేదు. మిగిలినజిల్లాలలో నిక్కచ్చిదిట్టముగా నేర్పాట్లు జరిగియుండలేదు. ఈవ్యసనమున కలవడిన ప్రజలు మానుకొనుటకష్టము. ఇదివరలోనున్న సాలు డిపార్టుమెంటును తీసివైచి దీనినికూడ ఆబ్కారీడిపార్టుమెంటులో కలిపి జాయింటుగా బనిచేయునట్లుంచిరి. ప్రభుత్వముయొక్క రాబడి హెచ్చుటకు రాజాజీ యింకను కొన్నిపన్నులను విధించెను. మొదటిది పుగాకుపన్ను, దేశములో ప్రతివారలును పుగాకు

ఉపయోగించు ప్రజాసంఖ్య అధికముగా నున్నది. దీనినిబట్టి పుగాకువంట క్రమముగా వృద్ధిచెందెను. కాబట్టి పుగాకుతో వర్తకముచేయువారు పన్నుకట్టవలయును. ఈపన్నునుకూడ సేల్సుటేక్సుడిపార్టుమెంటువారే వసూలుచేసెదరు. పుగాకుతో తయారుచేయబడిన చుట్ట, బీడీ, సిగరెట్లు మొదలగు సామాగ్రి సమ్మినవారివన్నును చెల్లించవలసియుండును. మొదట యిట్టి సామగ్రి నమ్ముటకు లైసన్సును పొందవలయును. తరువాత ప్రతినెలయు వారిరాబడినిబట్టి పన్నునుకట్టుకొనవలెను. ఈపన్ను కట్టువిధానమును ప్రభుత్వమువారు నియమించెదరు. లైసెన్సు లేకుండ పుగాకు సమ్మినచో శిక్షార్హులగుదురు. ఈవిషయములో కఠినశిక్షలనుకూడ విధించియున్నారు. రెండవది యెలక్ట్రిక్ పన్ను, ప్రతిగృహమునకును తదితర ప్రైవేటుస్థానములకును విద్యుత్కాంతిని సరఫరాచేసినందుకు పన్ను చెల్లించవలెను. ఒకమీటరు కింతయని ప్రతినెల యెన్నిమీటర్లుపట్టునో వాటిమీద పన్ను వేసెదరు. దీనికే యెలక్ట్రిక్ పన్నుఅందురు. ఇదివరలో నిట్టిపన్ను లేకపోయినను యెలక్ట్రిక్ సిటీ ప్రజల కుపయోగమయినది గాన ముఖ్యముగా నీపన్నుండవలయును. మూడవది వినోదప్రదర్శనములపై పన్ను యిదివరకే యుండెను. రాజాజీ యీపన్ను నధికముచేసెను. సినీమాల రాబడిమీదను, నాటకప్రదర్శనముల రాబడిమీదను పన్నును చెల్లింపవలయును. ఇంకను తదితర ప్రదర్శనములేమిజరిగినను వాటిరాబడిమీద పన్నును విధించెదరు. ప్రదర్శనమునకు ముందుగా పురపాలక సంఘాధికారులకు

తెలియపరచినచో వారిసంబంధమయిన మనుష్యులను ప్రదర్శనముకకు బంపెదరు. వీరు రాబడిమొత్తమును లెక్కచూచిపన్నును తీసికొనెదరు. దీనినే యెంటరుటైన్మెంటుపన్ను అనియెదరు. ఇట్టిపన్నులనువిధించి రాజాజీ ప్రభుత్వము రాబడిని హెచ్చుచేసెను. ఈపన్నులవలన ప్రజలకుపకారముకలుగ ప్రతీకారముగానుండెనని ప్రజలు అలజడిచేసియుండెను. దుర్వ్యసనసంబంధమయిన డిపార్టుమెంటులను తగ్గించి యీరాబడిని మరియొకవిధముగా సర్దుపాటుచేయుటకై యిట్టిపన్నుల నేర్పాటు గావించెను. ప్రజలకిది యుపకారమనియే తలంపవలసియున్నది. ముఖ్యముగా నీయేర్పాటులన్నియు 'రాజాజీ' తన స్వతంత్రబుద్ధిచే నియమించినవి. వీటి మంచిచెడ్డలను శాంతముగా గ్రహింపకతడు చేసియుండడు. ఇట్టివిషయములన్నిటిని కాంగ్రెసునాయకులతో సంప్రదించియే చేసియుండవచ్చును. రాష్ట్రపరిస్థితులనుబట్టి రాజాజీయ విషయములకు సహాయపడు విధములలో పెట్టుటకు ప్రయత్నము చేసెను.

రాజాజీ ప్రధానమంత్రిపదవిలోనుండగ మనము గ్రహింపవలసినవిషయము మఱియొకటున్నది. ఇది చాలముఖ్యమయినదని మాఅభిప్రాయము. ఇతడు తక్కినమంత్రుల సహాయమున తనబుద్ధిబలము నుపయోగించి 'మానిటోరియంబిల్లు' అను నొకదాని నమలులో బెట్టెను. దీనినే 'రైతాంగబిల్లు' యందురు. మనదేశములో రైతులధికముగానుండిరన్న విషయము మనకు తెలిసినదే! దేశశీలుడయు నీరైతాంగముమీద నాధారపడి

యున్నది. రైతుకష్టమువలననే యీనాందారుడును, జమీందారులును, ప్రజలును ఆధారపడి జీవింపకలుగుచుండిరి. రైతుకష్టపడకపోయినచో మనకు భోజనమేలేదు. దేశమున కరిష్టము ప్రాప్తమగును. ప్రజలలో ధనవంతులుతక్కువ. బీదవాండ్రు ఎక్కువగా నుండిరి. సామాన్యమయిన భూవసతి కలిగినవారు కుటుంబ కాలక్షేపము చేయుచుండిరి. రైతులలో జాలమంది భూవసతి లేక భూమి నమరకము తీసికొని పనిచేయుచుండిరి. ఒకవేళ భూవసతియున్నను, ఒకటిరెండు యెకరములకంటె యెక్కువ యుండదు. ఇట్టిబీదవారికి ధనవంతులు ధనమిచ్చి దీనిపై యెక్కువ వడ్డీని రాబట్టుచుండిరి. కొన్ని అప్పులకు 100 రూపాయలకు నెలకు ౨—౮—0 లు వడ్డీచొప్పున వందలు, వేలు అప్పునిచ్చి నాలుగైదుసంవత్సరములుండి మొత్తమునకు వారికున్న భూమినో లేక కొంపనో వ్రాయించుకొనుచుండిరి. ఈవిధముగా నప్పులను భరించలేక వారికున్నదంతయు వదలుకొని తినుటకుతిండి లేక పోయినను, తలదాచుకొనుటకు కొంపకూడలేనివారనేకులను మనము చూచుచుంటిమి. కొన్ని కేసులలో నమయానుకూలముగా చక్రవడ్డీనికూడకట్టి తీసికొనుచుండిరి. దేశమిట్టి దుస్థితిలోనున్నది. ఈదుస్థితిని తొలగించుటకై రాజాజీ మొదలైన మంత్రులీబిల్లు నమలులోపెట్టిరి. ఈబిల్లు అమలుకొనికివచ్చు సమయమునకు ముందుగానున్న అప్పులన్నియు వేలసంఖ్యమీదను, లక్షలసంఖ్యమీదనున్నను రు. 100 లకు నెలకు 0-8-0 చొప్పున లెక్కచూచి యివ్వవలసినదిగా తీర్మానించిరి. దీనివలన

చాలమంది పెద్దఋణస్థులకు కొంతవిముక్తి కలిగినది. అప్పటినుం డియు రు. 0-8-0 లకుపైన వడ్డీ చెల్లదని తీర్మానించిరి. ఎక్కువ వడ్డీతో కోర్టునకు వెళ్ళినను ప్రయోజనములేదు. అప్పటికమలులో నున్న పెద్దఅప్పులున్నవారందరును వెంటనే స్కేలుడవును పిటీషనులు కోర్టులో బెట్టిరి. ఇట్టిపిటీషనలు అన్నిచోట్లను కోర్టులలో వేలకువేలు వచ్చినవి. వడ్డీవిషయములో ఋణములు చాలతగ్గి పోయి చాలమందికి గొప్పయుపకారము జరిగినది. వారికున్న స్థిరాస్తులలో కొంతవ్యయపరచిన ఋణవిముక్తి జరిగినది. కాని ఋణదాతలకు చాలబాధకలిగినది. వీరిచ్చినఋణములకై కొన్ని ఆస్తులను సంపాదింపవచ్చునను యాశతోనుండిరి. ఈబిల్లు బయట పడిన వెంటనే ఋణదాతలకు మతిభ్రమకూడ కలిగినది.

ఈమారిటోరియంబిల్లు దేశములో బీదరైతులకును తదితర సంపన్నగృహస్తులకును అమోఘముగా నుపకరించెను. ఏమాత్రపు భూవసతియున్నను యీయాక్టు వారికి వర్తించును. ఎక్కువవడ్డీతో ప్రజలను పీడించు బ్యాంకర్లకుమాత్రము కష్టతరముగా నుండెను. తృప్తిలేకపోయినప్రయోజనములేదు. ఆశకు అంతులేదు. ఋణమునిచ్చి వానిపై కొద్దిలాభము ననుభవింప వలయునను కోరికలేక దురాశకలిగి ఆస్తులను హస్తంగతము చేసికొను దురభిప్రాయము గలవారీయాస్తులను వెంటతీసికొని పోరు. ఇది కష్టపడకుండవచ్చు ద్రవ్యము. ఋణస్తులు చాలశ్రమ నొంది తీర్చుకొనవలయును. ఈఋణవిముక్తి కలుగువరకును వారికి నిద్రాహారములు సరిగానుండవు. వీరింత కష్టముల పాలను

యున్న ఋణదాతలు సంతసించుచుందురు. వీరికి తృప్తిలేక బాధ పడుచుందురు. ఈకారణములచే దేశమందలి క్లిష్టపరిస్థితులను తొలగించుటకై కాంగ్రెసుప్రభుత్వ మిట్టి యేర్పాటులను గావించెను. ఇది సర్వజనసమ్మతమని విశదమయినది. ప్రభుత్వము వారుకూడ నీబిల్లును గొప్పగా నామోదించిరి. ప్రభుత్వము ప్రజాక్షేమమునకై యేర్పాటులను వీలైనంతవరకు చేయుటకే ప్రయత్నము చేయును. కాని వీరికి జమీందారులతోను, యెస్టేటుదారులతోను ముఖ్యముగా బనియుండునుగాన వారికి వ్యతిరేకమయిన సమస్యలను బ్రోద్బలము చేయరు. ప్రజలసౌఖ్యమునకై చేయవలసినకార్యములు ప్రభుత్వమునకు తెలియకపోలేదు. వారు పూర్తిగా నమలులోబెట్టుటకు సావకాశము లున్నంతవరకు చేయుచుందురు. కాని దేశములో సేవచేయునాయకుల కీబాధ్యత నుండుటచే వీరుధీమంతులును, మేధావంతులగుటచే నిట్టి ఘన కార్యములను దేశోద్ధారణకై చేయుచుండిరి.

రాజాజీ మెడ్రాసు లెజిస్లేటివు యెసెంబ్లీలో ప్రధానమంత్రిగానున్న సమయములో ఆంధ్రరాష్ట్రసమస్య వచ్చియున్నది. మనఆంధ్రదేశనాయకుడగు శ్రీ టంగుటూరి ప్రకాశముపంతులు ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రముండి తీరవలయునని గొప్పపట్టుదలతో బనిచేసెను. తక్కిన ఆంధ్రదేశనాయకులుకూడ నీవిషయములో గొప్పప్రయత్నములుచేసిరి. ఈసమస్యను దేశనాయకుడైన గాంధీమహాత్మునిదృష్టిలోనికిగూడ ప్రవేశపెట్టిరి. ఏకారణములచేతనో మహాత్ము డీకార్యమును రాజాజీబుద్ధిబలమునకు విడచిపెట్టెను.

రాజాజీకి 'టామిల్ నాడ్'లో బుట్టియుండుటచే టామిల్ నాడ్ పై యెక్కువభిమానము కలిగియుండుట సహజమే! మెడ్రాసురాష్ట్రములో ఆంధ్రదేశమును టామిలునాడియు కలిసియున్నవి. ఈ రెంటిలోను ఆంధ్రదేశము చాల సారవంతమయినభూమియనియు నిక్కడ భాగ్యవంతులు అధికముగానుండిరనియు టామిలునాడు ప్రజలు గ్రహించియుండిరి. ఆంధ్రదేశము ప్రత్యేకరాష్ట్రముగా విడిపోయినచో టామిల్ నాడుయొక్క ప్రాముఖ్యత తగ్గిపోవునని యు, టామిలిజనులకు ఆంధ్రదేశముతో సంబంధముతగ్గిపోవలసి యుండుననియు వారుగ్రహించి ప్రధానమంత్రి కుపదేశములు కూడ చేసియుండవచ్చును. రాజాజీ కీవిషయములన్నియు విశద ముగా దెలియును. ఆంధ్రులలో చాలముఖ్యులు ఆంధ్రరాష్ట్రము నకై చాలప్రయత్నములు గావించిరి. ఒకసారి దేశములకు ప్రత్యే కరాష్ట్రము నిచ్చినట్లుగా ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రమునిచ్చి రాష్ట్రరాజధానిగా బెజవాడను చేయవలసిగా ఘోషించిరి. కలవరములు బయలుదేరెను. ఆంధ్రదేశమంత్రు నుత్సాహపరచిరి. ఇత డు చాలక్రమతో బనిచేసియుండెను. కాని యేకారణములచేతనో ప్రధానమంత్రి దీనికడ్డువచ్చెననియే ప్రజలు బాధపడిరి. ప్రధాన మంత్రియే పూర్తిగా బనిచేసియున్నచో ముఖ్యముగా నాంధ్ర రాష్ట్రము వచ్చియుండును. సహజముగా నాంధ్రులన్న రాజాజీ గేయముగా జూచుననియు, నాంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము నిచ్చి నచో టామిలునాడు మూలపడుననియు, ఆంధ్రుల ప్రాముఖ్యత అధికమగుననియు, అసూయతో రాజాజీ యీసమస్యను పాడు

చేసెనని ఆంధ్రదేశస్థులు చాల విచారించిరి. రాజాజీ దురభిప్రాయముతో నాంధ్రరాష్ట్రమును కలుగజేయుట కడ్డువచ్చియుండను. అతడు గట్టిప్రయత్నము చేయుకపోవుట కితరకారణములు కూడ నుండవచ్చును. తుదకీయాంధ్రరాష్ట్రసమస్య పూర్తిగా చెడిపోయినది. దీనివిషయమయి శ్రద్ధవహించుటకు కాంగ్రెసు పార్టీ యసెంబ్లీనివదలి బయటకు రావలసివచ్చినది. ఈమంత్రులుండగా టంగుటూరు ప్రకాశముపంతులు జమీందారీబిల్లు నొకదాని సభలులో బెట్టుటకు బ్రయత్నముచేసెను. కాని ప్రధాన మంత్రి దీని కంగీకరింపనట్లు తెలియుచున్నది. ఈ యత్నమువలన జమీందారులకు నష్టముకలుగునను భావముతో కాంగ్రెసుపార్టీ లోనే అభిప్రాయభేదములు కలిగినవి. కాంగ్రెసుమంత్రులు రెండుసంవత్సరములు పరిపాలనచేసియుండిరి. ఈకాలములో ప్రతిసంవత్సరాంతమునను ఒకగ్రంథమును వెల్లడిచేయుచువచ్చిరి. ఇది యసెంబ్లీనాయకులు సంవత్సరములో జేసిన రాజకీయపనులను తెలియపరచును. పార్లమెంటులో జరిగిన విషయములు, చర్చలు నిర్ణీతఫలితములు నూతనముగా దేశములో బ్రవేశపెట్టిన నూతన పద్ధతులు మొదలగు విషయములన్నిటిని యీపుస్తకములో వెల్లడిచేసిరి. ఈపుస్తకమును చదువుటచే ప్రజలకు దేటతెల్లముగా విషయములన్నియు తెలియుచుండును. రెండుసంవత్సరములకాలములోనే మంచికార్యములను గావించెను. మంత్రులయొక్క పరిపాలనము చాలగొప్పగా యున్నది. ప్రజారంజకముగానుండెను. కాని ఆంధ్రులకనుకూలమయిన విషయము లేమియు

జరిగియుండకపోయిన ఆంధ్రదేశప్రజలుమాత్రము కొంచెము బాధపడిరి. ఆంధ్రులకు ఆంధ్రరాష్ట్రమే ముఖ్యము. ఆంధ్రరాష్ట్రమేర్పడినచో ఆంధ్రులయొక్క నిరుద్యోగసమస్య తొలగిపోయియుండును. ఆంధ్రులకు గావలసిన సౌకర్యములన్నియు కలిగియుండును. ముఖ్యమయిన ఆఫీసులన్నియు రాష్ట్రరాజధానియం దుండుటచే ఆంధ్రజిల్లాలందలి ప్రజలకు దగ్గరగా నుండును. వారివ్యవహారములన్నియు పరిష్కరించుట కందుబాటులో నుండును. ఆంధ్రభాషను వృద్ధిచేయుట కనవకాశములుండును. దేశనాయకులెవరు నీవిషయములో ప్రయత్నములు గట్టిగాజేసియుండలేదు.

మరియును రాజాజీ మంత్రిపదవిలో నుండుసమయములో గాంధీతత్వము ననుసరించియే కార్యములను నెరవేర్చుటకు ప్రయత్నములుచేసెను. మొదటినుండియు మహాత్ముడు సర్వజనసమ్మేళనమునకై పాటుపడుచు మతభేదములను విసర్జించమని ప్రజలకు బోధచేయుచుండెను. మిగిలిన దేశనాయకులందరు నీవిషయమయి మొదటినుండియు పనిచేయుచుండిరి. అస్పృశ్యనివారణము చాలముఖ్యమనియు, ఆదిఆంధ్రులను మనము దూరముగా నుంచుట భావ్యముకాదనియు, వారికి వివేకమును కలిగించుట మనకు కర్తవ్యమైవున్నదనియు గాంధీచెప్పుచుండెను. ఈఅంశములపై వ్యాసములను వ్రాసియుండెను. వ్యాసప్రచారణవలన యెక్కువప్రయోజనము కలుగలేదు. తీవ్రమయిన ప్రచారములు

సాగలేదు. ఆదిఆంధ్రులకు దేవాలయములందు ప్రవేశమీయవలె నని మహాత్ముడు చెప్పుచుండెను. ఈవిషయము సనాతనులకు కష్టముగా నుండవచ్చును. దీనినిగూర్చి ఆంధ్రమహాసభలో చర్చలు జరిగియున్నవి. 1937 సంవత్సరములో రాజాజీ మెడ్రాసుమెసంబ్లీకు ప్రధానమంత్రిగా నున్నపుడు దేవాలయప్రవేశము—అస్పృశ్యతానివారణ—యాక్టు నొకదానిని అమలులోపెట్టెను. అనగా అంటరానితనమును విసర్జించి అంటరానిజాతిని దేవాలయములలో తావియ్యవలెనని తీర్మానించిరి. దీనిపై సనాతనులు చాల అలజడిచేసిరి. పూర్వకాలమునుండియు నాచారములోనున్న విషయములను భిన్నము చేయరాదనియు, 'అస్పృశ్యత' అనునది మత సంబంధమయిన విషయమనియు, మతమునకును రాజకీయమునకును సంబంధములేదనియు, మతభేదములవలన రాజకీయవ్యవహారములు భిన్నములు కావనియు సనాతనులు వ్రాసిరి. ప్రజా మతభేదములులేక అందరు నేకమయినపుడే కాంగ్రెసుయుద్యమము బలవత్తరమగునని గాంధీయభిప్రాయము. దైవమునకు మానవమాత్రులందరును సమానులే. మనమందరమును రక్త కండరములతోబుట్టినవారమే! మనమందరమును భుజించు పదార్థము సమంబులే! ఇంతమాత్రమున అంటరానితనమెందుకు? వారు విద్యాహీనులైనచో మనము వారికి వివేకమును కలుగజేయవలెను. ఇది మనకు విధియైయున్నది. మనమేవారిని హీంసు

ము నాజూచిన వారికి ప్రపంచములో స్థానములేదని గాంధీతత్త్వ నాయకులువారి ఉద్యమాలను వెంటనే అమలులో పెట్టుటకు ప్రధానమంత్రులు ఆజ్ఞయిడిరి. అప్పుడు మొదట మధుర దేవాలయములోనికి అవర్ణహిందువులను ప్రవేశపెట్టుట కేర్పాటుగావించిరి. ఒకశుభముహూర్తమున నాయకుల ప్రముఖమున ఆదియాంధ్రులను కొంతమందిని పరిశుభ్రముగా స్నానమునుచేయించి పరిశుభ్రమయిన వస్త్రముల నలంకరించి మధుర దేవాలయములో ప్రవేశపెట్టిరి. అల్లరులేమియు జరుగకుండ పోలీసు అధికారులుండిరి. వారికి స్వామిదర్శనము చేయించి, పూజలునల్పి బయటకు తీసికొనివచ్చిరి. ఇట్టియేర్పాట్లు తక్కిన దేవాలయములలోను జరిగియుండలేదు. మద్రాసునాడు ప్రదేశములలోనే మొదటి ప్రయోగము జరిగెను. మద్యపాన నిషేధశాసనమ్ములో సేలంజిల్లాయును, దేవాలయప్రవేశమునకు మధురయు సావకాశముగా చిక్కెనవి. జయప్రదముగా [illegible]. [illegible] మంత్రాను తలపెట్టటిపు యొ సంబ్లిప్రధానమంత్రిగా నున్నంతకాలము రాజ్యాంగములో మంచి యేర్పాటులను [illegible]. ప్రజానుకూలముగానున్న విషయములు గావించినను ప్రజలకు ప్రతికూలముగానున్నవి కొంతవరకు నిరూపించడములో కారణములు లేకపోలేదు. ఏదియెట్లు న్నను [illegible] [illegible] [illegible] కార్యములనే [illegible] [illegible] [illegible] [illegible]

1939 సంవత్సరములో వీరు మంత్రిపదవులను వీడవలసివచ్చినది. 1939 సం॥న సెప్టెంబరునెలలో జర్మనీవారు పోలెండుదేశముపై యుద్ధము నారంభించిరి. అప్పుడు బ్రిటీషుప్రభుత్వమువారు జర్మనీవారిపై యుద్ధమును వెల్లడించుటయేగాక యిండియాదేశము కూడ జర్మనీకి విరోధియని తెలియపరచిరి. దీనిని కాంగ్రెసు ఆమోదింపక యిండియా యితరదేశములను విరోధిగాభావించి యిట్లు వెల్లడించుటలో బ్రిటీషు ప్రభుత్వమువా రభిప్రాయమేమి యని కాంగ్రెసు ప్రశ్నించెను. దీనికి సమాధానము ప్రభుత్వము నిర్మలముగానే చెప్పినది. జర్మనీదేశము లోకశాంతికి భంగము కలుగజేయుటకై యిట్టియుద్ధమును తలపెట్టెననియు, ప్రపంచములో శాంతిని నెలకొల్పుటకిట్టి డిక్లరేషనుచేసితిమనియు ప్రభుత్వము చెప్పినది. దీనికి కాంగ్రెసునాయకు లంగీకరింపలేదు. హిందూదేశవిషయములో ప్రభుత్వముచేసిన డిక్లరేషను హిందూదేశప్రజలకు ప్రశాంతము చెడునని యు, అన్ని దేశములకును మన దేశము మిత్రభావములో నుండెనని యు, కాబట్టి యట్టిడిక్లరేషను వెంటనే రద్దుచేయుమని యు కాంగ్రెసు కోరినది. దీనికి ప్రభుత్వమంగీకరింపక కాంగ్రెసునాయకు లభిప్రాయములను నిరసించిరి. అప్పుడు కాంగ్రెసుప్రభుత్వమునెడ నిరసనభావము జూపుచు యొసంబ్లీలను కాంగ్రెసు వదలివేయవలసినదిగా తీర్మానము సలిపిరి. అప్పుడు కాంగ్రెసుమంత్రులును తదితరమెంబర్లును వారిపదవు

లకు రాజీనామాయిచ్చి బయటకువచ్చిరి. హిందూదేశము యితర దేశముల కెప్పుడును సమభావముతో నుండునని వెల్లడించెను. దేశమునకు స్వతంత్రతకొరకు పాటుపడుచున్న సమయములో నిట్టి ప్రపంచయుద్ధమువచ్చినది ఇట్టిసమస్యను వృద్ధిచేసి దీని ఫలితములను గమనించుటకై కాంగ్రెసు ప్రయత్నముచేయు చున్నది. మొదట కాంగ్రెసుకోరికలను విచారించి పనిచేసినచో తదుపరి యితర దేశములతో మన దేశమునకున్న సంబంధబాంధ వ్యములను గమనింపవచ్చునని కాంగ్రెసు చెప్పినది. ప్రభుత్వము కాంగ్రెసు అభిప్రాయములన్నిటిని త్రోసిబుచ్చి వారుగావించిన తీర్మానములన్నియు సరియైనవని చెప్పెను.

1939 సంవత్సరములో కాంగ్రెసుయొసంబ్లీ వదలివేసెను. ప్రపంచములో అన్నిచోట్లను యుద్ధము ప్రారంభమయ్యెను. ఎక్కడచూచినను శాంతిభంగము కలుగుచుండెను. ఈసమయ ములో కాంగ్రెసుప్రభుత్వమునకు వత్తిడికలుగజేయ ప్రయత్నిం చుచుండెను. 1940 సంవత్సరములో యుద్ధతీవ్రత హెచ్చుచుం డెను. కాంగ్రెసునాయకులు దేశములో ప్రచారములు తీవ్ర ముగా జేయుచుండిరి. దేశములో నుద్యమమును మరల ప్రారం భించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. గాంధీమహాత్ముడు వ్యక్తిసత్యాగ్రహమును ప్రారంభించమని నాయకులకు తెలియ

పరచెను. 1941 సంవత్సరములో వ్యక్తిసత్యాగ్రహములు ప్రారంభమయ్యెను. ప్రతిచోటను ముందు ముఖ్యమయిన నాయకులు సత్యాగ్రహము చేయుచుండిరి. ఆసమయములో రాజాజీ మెడ్రాసుపట్టణములో నుండెను. ఇతడు మెడ్రాసులోనే వ్యక్తిసత్యాగ్రహము చేయదలంచెను. దీనికిముందుగా పట్టణమందు అచ్చుపేపర్లను పంచిపెట్టిరి. మెడ్రాసుయెసంబ్లీలో ప్రధానమంత్రిగా పనిచేసిన శ్రీరాజగోపాలాచారిగారు వ్యక్తిసత్యాగ్రహము చేయుదురని ప్రారంభించిరి. వ్యక్తిసత్యాగ్రహమన్నయేవ్యక్తి సత్యాగ్రహముచేయునో అతడుపట్టణములలో ముఖ్యప్రదేశములనుండి నియమించుకొన్నకాలములో బయలుదేరి మహాత్ముడు చెప్పిన 'స్లోగానును' చదువును. ఈస్లోగాను ప్రభుత్వము నిరసించుచుమాటలతోనున్నది. ఇందలియదార్థమయిన మాటలు జ్ఞాపకము లేనందున యిక్కడవ్రాసి యుండలేదు. మెడ్రాసులో రాజాజీ వ్యక్తిసత్యాగ్రహము చేయగా ప్రభుత్వమితనిని పట్టుకొని జైలులోనుంచిరి. అన్నిచోట్లను వ్యక్తిసత్యాగ్రహమును చేసినవారినందరిని పట్టుకొనక ముఖ్యులనే పట్టుకొని యుండిరి. రాజాజీజైలునకువెళ్ళి మరల 1942 సంవత్సరాంతమున బయటకువచ్చి ముందు జేరుగబోవు కార్యక్రమమునకై వేచి యుండెను. కాంగ్రెసునాయకులకు నితనికిని అభిప్రాయభేదములు కలుగ ప్రారంభించెను.

1943 సంవత్సరములో మహాత్ముడు ప్రభుత్వాధీనముగను అరికట్టవలయునని ఒక యుద్యమమును లేవనెత్తెను. ప్రభుత్వోద్యోగనిర్వహణ సాగకుండ చేయుటచే ప్రభుత్వమునకు నష్టము కలుగునని పట్టికలాఫీసులదగ్గరకు బోయి పికెటింగు చేయుమనుచును, ప్రతి విషయము క్రౌర్యరాహిత్యముగా నుండవలెననియు గాంధీ వెల్లడిచేసెను. కాని గాంధీతత్త్వము నెవ్వరును గ్రహించియుండలేదనియే చెప్పవలసియున్నది. ప్రతిచోటను కాంగ్రెసుసభలు జరుగుచుండెను. తీవ్రమయిన ప్రచారములు చేయుచుండెను. ప్రజలు కార్యక్రమములో దిగిరి. రైల్వేపట్టాలు తొలగించుటయు, టెలిగ్రాఫ్ తీగెలను ఖండించుటయును మొదలగు ప్రజలకు హానికరమయిన కార్యములు చేయుట ప్రారంభించిరి. మహాత్ముడిట్టికార్యములను చేయుమని యెన్నడును చెప్పియుండలేదు. కాని కాంగ్రెసు రిజల్యూషన్ను ప్రజలకు వెల్లడిచేయక రహస్యముగ నుంచిరి. కాలేజీలదగ్గరను, పాఠశాలలదగ్గరను పికెటింగు తీవ్రముగానే జరిగెను. క్షతిపనులవలన ప్రజలకు ప్రమాదము సంభవించునని ప్రభుత్వము కఠినచర్యలను తీసికొనుట ప్రారంభించెను. నేరస్థులను క్రమముగా బట్టుకొని శిక్షించి జైలునకు బంపుచుండిరి. ప్రభుత్వమున కొకవైపున శత్రువులవలన యుద్ధవిషయమయిన ఒత్తిడి కలుగుచున్నది. మఱియొకవైపున దేశములో

నలజడి హెచ్చుగానున్నది. కాబట్టి దేశములో శాంతిని నెలకొల్పుటకు ప్రభుత్వము కఠినచర్య తీసికొనక తప్పినదికాదు.

ఈసమయములో జర్మనీప్రభుత్వ యుద్ధేకమధికముగా నుండెను. జర్మనీ జపాను ఇటలీ మూడుదేశములును మైత్రితో వెల్లడిచేసికొని వెంటనే జపాను బ్రిటిషుప్రభుత్వముపై యుద్ధము వెల్లడిచేసెను. ఇట్టి క్లిష్టపరిస్థితులలో ప్రభుత్వమునకు సహాయపడి తరువాత దేశమునకై శ్రమపడవచ్చునను సూచనలు గాంధీ తెల్పినను తక్కినవారాయన అంగీకరింపలేదు. దేశములో నల్లరులు అధికమగుచుండెను. ప్రజల కశాంతము కలుగుచుండెను. ఆతరి దేశప్రభుత్వములకు ప్రతికూలముగా నుండునట్లొక యాక్టును కాంగ్రెసునాయకుడగు మహాత్ముడు తయారుచేసెను. దీనికి చాలమంది కాంగ్రెసునాయకులు వ్యతిరేకులయ్యిరి.

రాజాజీకూడ సిద్ధాంతమునకు ప్రతికూలుడయి, యీయాక్టు నమలులోబెట్టినయెడల ప్రభుత్వమువలన లాభకరమయిన విషయములు చేకూరకపోవుటయేగాక జర్మని జపాను మొదలగు దేశములతో హిందూదేశముయొక్క స్నేహభావము చెడుననియు యాక్టును రద్దుచేయమని కోరెను. దీనికి మహాత్ముడంగీకరించినట్లగుపించలేదు. దేశపరిస్థితులనుబట్టి రానురాను దేశములో నక్రమములు జరుగునను అభిప్రాయముతో ప్రభుత్వము

మహాత్ముడు జవహరులాలు మొదలగు దేశనాయకులను జైలు నకుబంపివేసిరి. కొన్నిమూకలకు శిక్షలను విధించి అరాజకముగా ప్రవర్తించినవారిని జైలునకు బంపిరి.

కాంగ్రెసులో నభిప్రాయభేదములు కలుగుటచేతను గాంధీతత్వము భేదించుటచేతను రాజాజీ కాంగ్రెసులో తనకున్న పెద్దగౌరవపదవుల కన్నిటికి రాజీనామానిచ్చి యొక్క-కాంగ్రెసు సభ్యత్వము నుంచుకొనెను. రాజాజీ ప్రస్తుతము మెడ్రాసులో నుండి విశ్రాంతిని గైకొనుచు దేశములో క్లిష్టపరిస్థితులను సర్దుపాటు చేయుటకు బ్రయత్నము చేయుచుండెను.

ముఖ్యముగా నిటీవల హిందువులకు మహమ్మదీయులకు కలిగిన అభిప్రాయభేదమువలన యీరెండుమతములకును దేశములో నెక్కు-చోట్ల అల్లరులు ప్రాప్తమయ్యెను. మతనాయకులుగూడ వీటిని సవరణచేయలేకపోయిరి. దేశములో హిందూ మహమ్మదీయులకు సోదరభావము కలుగజేసి వారు ఐక్యమత్యమును వృద్ధిచేసి దేశారిష్టమును తొలగించుటకు బ్రయత్నించుచుండెను.

శ్రీరాజగోపాలాచారిగారు ప్రథమమునుండియు రాజకీయములో నప్రమత్తముగ బనిచేసియుండిన వాడగుటచే విశేష

మయిన గౌరవమును సంపాదించెను. దేశనాయకుఁడగు గాంధీ మహాత్ముని వియ్యంకునిగా సంబంధముకలిపి సంఘోద్ధారణకై సేవచేసెను. సంఘములందలి దురభిప్రాయములను తొలగించి సంఘనాయకులద్వారా సంఘప్రజలకు దేశప్రవృత్తిలక్షణము లను తెలిసికొనుటయందు అలవాటుచేసెను. జాతిమతభేదములు పాటింపక దేశసేవచేయువ్యక్తికి నిజమయిన దేశాభిమాన ముం డునని నితనియభిప్రాయము. ఇదియే మనము ముఖ్యముగా గ్రహింపవలసిన విషయము. రాజకీయవిషయములలో చర్చించుట రాజాజీని మించియుండనని చెప్పవలసియున్నది. ప్రతివిషయ మందలి లోటుపాటులను వెంటనే గమనింపగలశక్తి యితనియం దున్నది. వాటిని సమముగా సర్దుపాటు చేయించగలడు. ఇతరు లను సావకాశముగా దృష్టిపఱచి వారికి విషయములందు అభి రుచి కలుగజేసి వారనుమతిమీదనే కార్యసాధనము నెరవేర్చును. ఎట్టిశక్తిసామర్థ్యములుగలవారైనను తనయొక్క మేగ్నటువము చేలోబికించుకొనును. అట్టివ్యక్తిగతమయినశక్తి యితనియందు ముఖ్యముగా మనము గమనింపగలము.

ఇతనిదృష్టియందు గొప్ప ప్రభావమున్నది. దృష్టితీవ్రతచే యితరుల అభిప్రాయమును శీఘ్రగతిని గమనించును. మానస మనోరమ్యమయినకార్యములను చేయుచు తన వాక్యచమత్కా

లతో కాలమును వెలిబుచ్చినీ. నాదభిప్రాయముతోనే చక్క-
బెట్టవలసిన విషయములను యితరులతో జేయింపగలశక్తి
యున్నది. ఇతరులమనస్సు నొవ్వకుండగ కార్యవిధానమును
పూర్తిచేయును. ఇతరులచేతనే యట్టికార్యమును చేయించును.
అత్యవసరమయిన పరిస్థితులు కలిగినపుడే తాను స్వయముగా
కార్యములోనికి దిగును. పరిపాలనమున కార్యములను సాధిం
చును. అసాధ్యమయినకార్యములను బహుసులభముగా నెర
వేర్చును. ఇట్టిశక్తివంతుడు కాబట్టియే ప్రొహిబిషనుకార్య
ములో పూర్తిగా శేలంజిల్లానంతను కట్టివేసెను. మధురాదేవా
లయములో అస్పృశ్యతానివారణకై ఆదియాంధ్రులను ప్రవేశ
పెట్టకలిగెను. ఈరెండు ఉద్యమములును పూర్తిగా జయము
గాంచెను.

మఱియొక విషయమును గమనింపవలసియున్నది. వార
లు నాడు తమకు నితర [illegible] కాబట్టి [illegible] యిట్టి
కార్యములను చేయింపకలిగినవియు మెడ్రాసు లెజిస్ లేటివ్ వె
సంబ్లీ ప్రధానమంత్రిపదవిలో నుండుటచేతను అధికారమును
చలాయించి యిట్టికార్యమును చేయకలిగిరని ప్రజ లభిప్రాయ
పడిరి. ఇదియు కొంతవరకు యదార్థము: కాని రాజాజీ లోశక్తి
లేకపోలేదు. [illegible]

వారు కానేగాక యుత్తరప్రదేశములో నివసిస్తున్న వారు నేర్చుకొనిన నను విషయము మరచు తెలియును.

సనాతన మతస్థు లనేకులు యితరప్రచారములను ఖండించుటకు ప్రయత్నముచేసిరి. అస్పృశ్యతావిషయములోనే వారు గట్టిగా పట్టుబట్టిరి. రాజాజీకూడ దైవభక్తిగలవాడు. ఆచార నియమములయందు అభిమానముగలవాడు. పూర్వోక్తక్రమమును విడనాడక ప్రవర్తించువాడు. గీతాప్రశంసగలవాడు. గీతోపదేశమును చేయువాడు. కాని దేశనాయకుని ప్రబోధనలకు బద్ధుడై యతనియాజ్ఞను నెరవేర్చుటయే తనకర్తవ్యమని నమ్మియుండెను. ఎట్టిదుర్బలమయిన కార్యమునైనను, యెంతటి కష్టసాధ్యమయిన ప్రచారమునైనను గురునాజ్ఞయైనచో తాను జేయకతప్పదు. రాజాజీ యెల్లప్పుడును మహాత్ముని తనగురువుగా భావించెను. అతనివాక్యములను వేదవాక్యములుగా దీసికొనెను. అతనిమాటల కడ్డుగా బ్రతిమాల వాగ్వాదము లెన్నడునుచేసి యుండలేదు. కాని ప్రస్తుత ప్రపంచపరిస్థితులనుబట్టి యిటీవల మహాత్ముడు శాసించినతీర్మానములు దేశాభివృద్ధికి ప్రతికూలముగా నుండుననియు నితరదేశీయులతో విరోధభావము లుద్భవింపజేయుననియు చెప్పి యట్టితీర్మానమును రద్దుచేయుమని కోరెను. దీనికి మహాత్ముడు వ్యతిరేకభావమును జూపెను. రాజాజీ

హృదయపూర్వకముగా నట్టి తీర్మానములు ఫలింపవని గ్రహించియో మఱియేయితరకారణములవలననో కాంగ్రెసులో తనకున్న పదవులన్నిటికి నొకేసారి రాజీనామా నిచ్చెను. ఒక్క కాంగ్రెసుసభ్యత్వముమాత్ర ముంచుకొనెను. కాని కాంగ్రెసుదృష్టిలో తీవ్రమయిన కార్యమును చేయుచునేయుండెను. దేశము ప్రస్తుతము గొప్ప అరిష్టములో నున్నది. ప్రపంచమంతటను శాంతి లేదు. అందు ముఖ్యముగా మనదేశపరిస్థితులు క్లిష్టముగా నుండెను. ప్రభుత్వమునకును కాంగ్రెసునకును మధ్యవర్తిగానుండి కార్యసాఫల్యముచేసి కొంత ప్రశాంతమార్గము నేర్పడునట్లు చేయవలెనని రాజాజీ అభిప్రాయము.

దీనికై గొప్పప్రయత్నములు చేయుచుండెను. ప్రభుత్వాధికారులతో ప్రసంగించుటకు ప్రయత్నములను గావించుచుండెను. కాంగ్రెసునాయకులతో సంప్రదించుచుండెను. ఇదియిట్లుండ హిందూమహమ్మదీయసమస్య బయలుదేరినది. ఈరెండుమతములకును సమభావము చేకూరినగాని నిర్విఘ్నముగా కార్యము నెరవేరదని రాజాజీ మహమ్మదీయనాయకులతో సంప్రదింపనెంచెను. హిందూమహాసభ నాయకులను ప్రస్తుతపరిస్థితులను గమనించునట్లుచేసి హిందూమహమ్మదీయు లైకమత్యమునకై పాటుపడినగాని దేశముకు ప్రశాంతము కలుగదు.

హిందూ మహాసభ్యులకు [illegible] ని [illegible]చో ప్రభుత్వమునకు [illegible] దేశమును స్వతంత్రపరిపాలనాశక్తి చాలదనియు నిట్టిపరిస్థితులలో [illegible]దేశము నకు స్వాతంత్ర్యహక్కులనిచ్చినచో నరాజకముకలిగి [illegible]జలసౌఖ్య మునకు భంగముకలుగుననియు ప్రభుత్వము చెప్పుచుండెను. ఇక ముందుకూడ నట్లేచెప్పును. కాబట్టి యిట్టివిషమస్థితులను తొల గించుటకు బ్రయత్నము చేయుచుండెను. ఉభయపార్టీలును కలిసివచ్చినచో తప్పక యిట్టిప్రయత్నములు నెరవేరుచుండును ఇట్టిసూచన లేమియు నందు[illegible]లో లేకుండెను. ప్రస్తుత మిదివరే మిషపెట్టుకొని గొప్పప్రయత్నము చేయుచుండెను. శరీ రమునకు కొంత శాంతికూడ నవసరము గాన తీవ్రమయిన ప్రచా రమేమియు చేయుటలేదు. మరియు ప్రస్తుతరాజకీయపరిస్థితులు ముందెట్లుమారునో యేరికిని తెలియుటలేదు. వీటినిగమనించుచు రాజాజీ కాలము వెలిబుచ్చుచుండెను. ఇటీవల విశ్వవిద్యాలయ పట్టపరీక్ష డిగ్రీలనిచ్చు సమయమునకాతనినియాహ్వానింపగా [illegible]నికి వెళ్ళి విద్యార్థుల కుపన్యాసమిచ్చెను. అచ్చట విద్యార్థులయొక్క నియమములనుగూర్చి మాట్లాడెను. ప్రస్తుతరాజకీయ పరిస్థితు లను జెప్పుచు దేశమునకు విద్యార్థులసహాయ మెంతావశ్యకమో తెలియపరచెను. మధ్యమధ్య సభలకితనిని యాహ్వానించినచో

[illegible] పెంచెను. [illegible] [illegible] విధానమును కాంగ్రెసు విధానమును [illegible] [illegible] సెను. ప్రధానమంత్రిపదవిలో తానుజేసిన [illegible]ములనుగూర్చి ప్రజలుపడిన దురభిప్రాయములనుగూర్చి విస్తరించిచెప్పుచుండెను. తానుచేసిన కార్యములన్నియు రాష్ట్రప్రజల కనుకూలముగా నుండెననియు ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకముగా నేమియుండలేదనియు బహిరంగముగా చెప్పుచూవచ్చెను. ఆంతరాత్మకమయిన విషయములను గ్రహింపవలెను [illegible] కాంగ్రెసునియమములనుదాటి ప్రవర్తించియుండలేదు. కాంగ్రెసు జనుమతిప్రకారము కార్యములన్నిటిని నెరవేర్చెను. తనస్వాభిప్రాయములను పూర్తిగా వెల్లడిచేసెను. [illegible] ప్రజలకెట్టివిధముగా నుండునో గ్రహించి [illegible] కాన్స్టిట్యూషనులో బెట్టెను. పదవిత్యజించిన నాయకుడయిన అర్హతలను జూపెను. కొన్నివిషయములలో సర్దారులకు రాజాజీకి నభిప్రాయభేదములు కలిగియుండవచ్చును. [illegible] వ్యక్తిగతముగా మనము సింహావలోకనచేయుటకు విషయములను గ్రహింపవలసి యుండును. ముందురాబోవు రాజకీయ మాటలలో రాజాజీ పాల్గొని సమయస్ఫూర్తియైన ఘనకార్యములను చేయుననియే గ్రహింపనగును.

వేణుఆర్టు - ఆల్కట్ తోట రాజమండ్రి.

Simple school letters.

సింపిల్ స్కూలు లెటర్సు.

ఇంగ్లీషు - తెలుగు.

గ్రంథకర్త: ఏ వి. యస్. అప్పారావు.

ఇందు బాలుర కత్యంతోపయోగకరమగునట్టుల సులభశైలిని పలురకల ఉత్తరములను వ్రాయుట దెలుపబడినది. ఇంగ్లీషుజాబులకు తెలుగున తర్జుమా కూడా వ్రాయబడినది. ఇది చదివిన విద్యార్థులవలీలగా రకరకముల జాబుల నతి నిపుణతతో వ్రాయగల్గుదు రనుట నిస్సందేహము. స్కూలువిద్యార్థులకు తమ పరీక్షలం దుత్తీర్ణులగుటకీ లేఖలు చదివితీరవలెను.

వెల. రు 0—8—0

నీతికథలు MORAL STORIES

గ్రంథకర్త: ఆర్. నారాయణమూర్తి. బి. ఏ.

విద్యార్థులకు ముఖ్యముగ నీతికథ లత్యావసరము. ఇందు ఆంగ్లములోను. తెలుగులోను సులభశైలిని. యతిమనోహరముగ నుండు నీతికథలు సమకూర్చబడినవి. ఒక్కొక్క కథ యొక్క నీతిని బోధించును ఈగ్రంథమును చదివిన విద్యార్థులు సత్ప్రవర్తన గలవారగుటయే గాక తోడి విద్యార్థులను గూడ సత్ప్రవర్తన గలవారిగ చేయగలరు. ఇట్టి సుబోధకములగు చక్కటి నీతికథలు గల గ్రంథమిదివరలో వెలువడలేదు. వెల 0—8—0.

పి. బాపిరాజు బుక్ సెల్లర్సు రాజమండ్రి.